ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in | సంపుటి:16 | సంచిక :269 | 23 ఆదివారం ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari



## సచివాలయం ముందు
# పెద్ద గుంత...

- లంకె బిందల కోసం తవ్వారా అంటూ కెటిఆర్ సెటైర్లు

**హైదరాబాద్,ఆగస్ట్22( ప్రజా వీక్షణం ):**
హైదరాబాద్‌లోని రోడ్ల దుస్థితికి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఏకంగా తెలంగాణ సచివాలయం ముందే పెద్ద గుంత తవ్వి అలాగే వదిలేయడంపై ఓ నెటిజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భారీ గుంతను చూపిస్తూ ఎక్స్‌లో చేసిన పోస్టుపై ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

...మిగతా 2 లో...



## హైదరాబాద్‌లో విద్యావ్యవస్థ పటిష్టతకు
# అంగీకారం...

- యూనివర్సిటీ ప్రతినిధులతో సిఎం రేవంత్ చర్చలు...
- తెలంగాణలో విద్యా,పరిశోధనలకు కేంబ్రిడ్జ్ సహకారం...

**హైదరాబాద్, ఆగస్ట్22( ప్రజా వీక్షణం ):**
తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. ...మిగతా 2 లో...

## అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. డీఎంకే
# సంచలన నిర్ణయాలు..!

- డీఎంకే పార్టీ సంస్థాగత నిర్మాణంలో కీలక మార్పులు
- కొత్త నాయకత్వానికి అవకాశం కల్పించడమే ఈ సంస్కరణల ఉద్దేశం
- బ్రాంచ్ పార్టీ కార్యదర్శి పదవికి గరిష్ఠ వయోపరిమితి 45 ఏళ్లు
- మున్సిపల్, సిటీ, టౌన్ పంచాయతీ వార్డు కమిటీ కార్యదర్శులకు 50 ఏళ్ల పరిమితి
- కీలక పదవుల్లో ఎన్నికైన వారు గరిష్ఠంగా రెండు టర్ములు మాత్రమే



డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో కీలక మార్పులు చేపట్టారు. పార్టీకి కొత్త రక్తాన్ని తీసుకురావడమే లక్ష్యంగా పలు కీలక పదవులకు వయోపరిమితి విధించడంతో పాటు.. వరుసగా రెండు పర్యాయాలకు మించి ఆ పదవుల్లో కొనసాగకుండా కొత్త నిబంధనలు తీసుకొచ్చారు.చెన్నైలో జరిగిన డీఎంకే కార్యవర్గ సమావేశంలో ఈ మార్పులకు సంబంధించిన తీర్మానాలకు ఆమోదం లభిం చింది. ఈ సంస్కరణలు పార్టీ సంస్థాగత వ్యవస్థలో కొత్త నాయకత్వానికి అవకాశం కల్పిస్తాయని డీఎంకే వర్గాలు పేర్కొన్నాయి. అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి పార్టీ వర్గాల్లో కొత్త ఉత్సాహం నింపుతాయని భావిస్తున్నారు.కొత్త నిబంధనల ప్రకారం బ్రాంచ్ పార్టీ కార్యదర్శి పదవికి గరిష్ఠ వయోపరిమితిని 45 ఏళ్లుగా నిర్ణయించారు. మున్సిపల్, సిటీ, టౌన్ పంచాయతీ వార్డు కమిటీ కార్యదర్శుల వయసు 50 ఏళ్లకు మించకూడదు.టౌన్ పంచాయతీ పార్టీ కార్యదర్శులు, ఏరియా కమిటీ కార్యదర్శులు, సిటీ కమిటీ కార్యదర్శులకు గరిష్ఠ వయోపరిమితిని 60 ఏళ్లుగా నిర్ణయించారు. ...మిగతా 2 లో...



# ఆర్ఎఫ్‌సీఎల్ షట్‌డౌన్‌తో యూరియాకు కొరత

- తక్షణం జోక్యం చేసుకోవాలన్న మంత్రి తుమ్మల

**హైదరాబాద్,ఆగస్ట్22( ప్రజా వీక్షణం ):**
రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) షట్‌డౌన్‌పై తక్షణమే జోక్యం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

...మిగతా 2 లో...



## రాష్ట్ర అభివృద్ధికి
# కేంద్రం మోకాలడ్డు

- సిఎం అమెరికా పర్యటన తిరస్కరించడం నిరంవకుశం
- మంత్రి పొన్న ప్రభాక్ విమర్శలు

**సిద్దిపేట,ఆగస్ట్22( ప్రజా వీక్షణం ):**
తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందంటూ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ అయ్యారు. ...మిగతా 2 లో...



## యూపి ఎన్నికల్లో
# పటిష్ఠ చర్యలు...

- యోగి సహా 52మంది నేతలకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు

02



## నిషేధిత జాబితా పేరుతో
# వేధింపులు..

- ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారం ఎక్కడిది
- ఉప్పల్ బాధితులతో హరీష్ రావు

**హైదరాబాద్,ఆగస్ట్22( ప్రజా వీక్షణం ):**
నిషేధిత జాబితా పేరుతో ప్రజల భూము లను కబ్జా చేసే హక్కు ఎవరు ఇచ్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇది 30 శాతం కమిషన్ సర్కార్ అని ప్రజలే అంటు న్నారని తెలిపారు.

...మిగతా 2 లో...

## లా గ్రాడ్యుయేట్లకు సుప్రీంకోర్టు
# గుడ్ న్యూస్.. అర్హత సడలింపు...

- జడ్జి పరీక్షలకు మూడేళ్ల ప్రాక్టీస్ నిబంధన సడలింపు
- ఇకపై ఏడాది అనుభవంతోనే పరీక్షకు హాజరయ్యే అవకాశం
- 2:1 మెజారిటీతో సుప్రీంకోర్టు కీలక తీర్పు
- ఎంపికైన వారికి రెండేళ్ల పాటు ప్రత్యేక శిక్షణ, క్లర్క్‌షిప్
- 2027 ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధన పూర్తిస్థాయిలో అమలు

జ్యుడీషియల్ సర్వీసెస్ (న్యాయమూర్తుల నియామక) పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల అర్హత విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. న్యాయవాదిగా కనీసం మూడేళ్ల అనుభవం ఉండాలన్న నిబం ధనను సడలించిన ధర్మాసనం, ఇకపై ఏడాది పాటు ప్రాక్టీస్ చేసిన అనుభవం ఉంటే సరిపోతుందని స్పష్టం చేసింది.

...మిగతా 2 లో...





## డెమొక్రాట్లు గెలిస్తే పన్నులు పెరిగి, ఉద్యోగాలు పోతాయని
# హెచ్చరిక..!

- సుంకాలే తనకెంతో ఇష్టమైన పదమని చెప్పిన అమెరికా అధ్యక్షుడు
- విదేశీ కంపెనీలు అమెరికాలోనే కార్ల ఫ్యాక్టరీలు నిర్మిస్తున్నాయని వెల్లడి
- టారిఫ్‌ల వల్లే దేశంలోకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వివరణ
- టారిఫ్‌లతోనే అమెరికా ధనిక దేశంగా మారింది

02



## హార్మూజ్‌పై ట్రంప్
# కొత్త మెలిక

- ఇరాన్‌కు సాయం చేసే దేశాలపై ఆంక్షలు

**వాషింగ్టన్,ఆగస్ట్22( ప్రజా వీక్షణం ):**
పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసాయి తారా స్థాయికి చేరేలా ఉన్నాయి. హర్మూజ్ జలసంధి విష యంలో ఇరుదేశాలు పట్టువీడక పోవడమే అందుకు కారణం. హర్మూజ్‌ను తమ భూ భాగంగా ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌పై ఆర్థికపరమైన ఆంక్షలు విధిస్తామని హెచ్చరించారు.

...మిగతా 2 లో...

GENERAL NEWS

ప్రజావీక్షణం దినపత్రిక

23 ఆదివారం ఆగస్టు 2026

www.prajaveekshanam.in

# రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం మోకాలడ్డు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశీ పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్తే అనుమతి నిరాకరించడం కేంద్రం నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సందర్భంగా కేంద్రం తీరుపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. దీనిపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పల్లె పల్లెలెకు పొన్నం అన్న- ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో మంత్రి పొన్నం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెబుతున్న 'వికసిత్ భారత్-2047' లక్ష్యం నెరవేరాలంటే ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణకు న్యాయంగా రావాల్సిన ఆర్థిక సహకారం, నిధుల విషయంలో కేంద్రం సానుకూలంగా వ్యవహరించాలని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసం రాష్ట్ర బీజేపీ నాయకులు ఎందుకు గళమెత్తడం లేదని మంత్రి ప్రశ్నించారు. కేంద్రం పక్క రాష్ట్రాలకు నిధులు ఇస్తున్నప్పుడు తెలంగాణకు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని వారిని సూటిగా ప్రశ్నించారు. ఞాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రయోజనాల కోసం కేంద్రంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కేంద్రం కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం 'ప్లలె ప్లలెకు పొన్నం అన్న- ప్లలె ప్లలెలో ప్రజా పాలన' కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రజలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మంత్రి పొన్నం వెల్లడించారు.

## సచివాలయం ముందు
# పెద్ద గుంత...

మొదటిపేజీ తరువాయి

ఈ పోస్టుపై స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. రేవంత్ సర్కార్‌పై సెటైర్లు వేశారు. సెక్రటేరియట్ ముందే ఇంత పెద్ద గుంత ఉంది. ఎవరైనా సెక్రటేరియట్ చూసుకుంటూ వస్తే ఈ గుంతలో పడి ఛస్తారని ఆందోళన వ్యక్తం చేశాడు. ఇంతమంది పోలీసులు వెళ్తుంటారు. ఇంతమంది జనాలు వెళ్తుంటారు.. అలాంటి చోట ఏంటి గుంతనా అని ప్రశ్నించారు. సీఎం గారూ హుస్సేన్ సాగర్‌ను ఇక్కడ కూడా పెట్టాలని అనుకుంటున్నారా? అని వ్యంగ్యంగా ప్రశ్నించారు. రోజూ ఎంతోమంది తిరుగుతుంటారు.. దీన్ని క్లోజ్ చేద్దామన్న రెస్పాన్సిబిలిటీ ఉండదా? జీహెచ్ఎంసీ వాళ్లు రోడ్లపై తిరుగుతూ చూడరా? అస్తమానం ఎవరో ఒకరు కంప్లయింట్ ఇస్తేనే తెలుస్తుందా? అని నిలదీశారు. వీలైనంత తొందరగా దీనిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. అంతేకాకుండా.. లోపల ఇలాంటివి చాలా ఉన్నాయ్.. లోపల దాచిపెట్టాం అని జీహెచ్ఎంసీ అన్నట్లుగా క్యాప్షన్ పెట్టాడు. పోస్టు వైరల్‌గా మారడంతో హైదరాబాద్ రోడ్ల పరిస్థితి, కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే కేటీఆర్ కూడా స్పందించారు. లంకెబిందెల కోసం తవ్వుతున్నారేమో అని వ్యంగ్యంగా కామెంట్ పెట్టారు. దీనికి నవ్వుతున్న ఎమోజీని కూడా జత చేశారు. దీంతో కేటీఆర్ కామెంట్ కూడా వైరల్‌గా మారింది.

## నిషేధిత జాబితా పేరుతో
# వేధింపులు...

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన వందలాది మంది 22ం బాధితులు వచ్చి తమ ఆవేదన చెబుతుంటే గుండె కలిచివేసిందని అన్నారు. సర్వే నంబర్ 215, 215 పార్ట్‌లలో 30 ఏళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా సుమారు 1,500 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్లను రాత్రికి రాత్రే కాంగ్రెస్ ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద 22ఎ నిషేధిత జాబితాలో చేర్చడం అత్యంత దుర్మార్గమని హరీశ్‌రావు మండిపడ్డారు. కష్టాల్లో ఉన్నప్పుడు ఇల్లు అమ్ముకుందామని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే.. ఆస్తి ప్రొహిబిషన్‌లో ఉందన్న విషయం తెలియడంతో కాలనీ వాసులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని అన్నారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లను అడ్డుపెట్టుకుని ప్రజలపై ఒత్తిడి తెచ్చి 30 శాతం కమీషన్లు దండుకునేందుకే ఇలాంటి కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా కోడై కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలకు ఇప్పుడు 22ం భయం చూపిస్తూ, బినామీలతో సెటిల్మెంట్లు చేసుకునే దందాకు తెరలేపారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. దీనికి మీ సమాధానం ఏంటని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బోడుప్పల్ కాలనీ వాసులు సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాధితులందరూ అధైర్యపడవద్దు. ఈ వసూళ్ల సర్కార్ మెడలు వంచైనా సరే మీ ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. మాటలు పక్కనబెట్టి, తక్షణమే ఆయా కాలనీలను 22ం నిషేధిత జాబితా నుంచి తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే బాధితుల పక్షాన బీఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## హైదరాబాద్‌లో
## విద్యావ్యవస్థ పటిష్టతకు
# అంగీకారం...

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న మానవ వనరులు, సాంకేతిక సామర్థ్యాలు, పరిశ్రమలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై కూడా సమావేశంలో వివరించారు. అదేవిధంగా సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ కార్యక్రమాలు, స్టార్టప్‌ల అభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకత్వం, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఇరుపక్షాలు చర్చించాయి. తెలంగాణ యువతలో ఉన్న ప్రతిభను ప్రపంచస్థాయి వేదికలకు తీసుకెళ్లేందుకు కేంబ్రిడ్జ్ సహకారం అందించడంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలపై కేంబ్రిడ్జ్ విద్యావేత్తలు సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, భాగస్వామ్యాన్ని ఆచరణలోకి తీసుకురావాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

# ఆర్ఎఫ్‌సీఎల్ షట్‌డౌన్‌తో యూరియాకు కొరత

మొదటిపేజీ తరువాయి

దీని వల్ల సుమారు 10 రోజుల పాటు యూ రియా ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో యూరియా డిమాండ్ అధికంగా ఉన్న వేళ ఈ షట్‌డౌన్ ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాకు మంత్రి తుమ్మల లేఖ రాశారు. గత ఖరీఫ్ సీజన్‌లో112 రోజుల పాటు ఆర్ఎఫ్‌సీఎల్‌లో యూరి యా ఉత్పత్తి నిలిపి వేశారని గుర్తు చేశారు. ఈ సంస్థ తరచూ షట్‌డౌన్ కారణంగా రాష్ట్రంలో యూరియా సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ఎఫ్ఎస్ ద్వారా రైతులకు యూరియా అందించడంలో ఆర్ఎఫ్‌సీఎల్ కీలకమని ఆ లేఖలో స్పష్టం చేశారు. ప్రస్తుతం షట్‌డౌన్‌ను త్వరగా ముగించి యూరియా ఉత్పత్తిని పునరుద్ధరించాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని ఆయన కోరారు. ఆర్ఎఫ్‌సీఎల్ లోటును ఇతర దేశీయ ఎలాంట్లు, దిగుమతుల ద్వారా భర్తీ చేయాలని కేంద్రానికి ఆయన విన్నవించారు. రైతులకు ఇబ్బంది లేకుండా ముందస్తుగా తగినంత యూరియా నిల్వలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. నేటి (ఆగస్టు 22) నుంచి రామగుండం ఎరువుల కర్మాగారాన్ని షట్‌డౌన్ చేసిన సంగతి తెలిసిందే.

## లా గ్రాడ్యుయేట్లకు సుప్రీంకోర్టు గుడ్ న్యూస్..
# అర్హత సడలింపు...

మొదటిపేజీ తరువాయి

అయితే, జస్టిస్ వినోద్ చంద్రన్ ఈ తీర్పుతో విభేదించారు.గతంలో 2025 మే నెలలో ఇచ్చిన తీర్పు ప్రకారం, జడ్జి పరీక్ష రాయాలంటే లా గ్రాడ్యుయేట్లకు మూడేళ్ల పాటు న్యాయవాదిగా ప్రాక్టీస్ ఉండటం తప్పనిసరి. తాజా తీర్పుతో ఈ నిబంధన మారింది. ఇకపై ఏడాది అనుభవం ఉన్నవారు ప్రిలిమినరీ స్థాయి జ్యుడీషియల్ సర్వీసెస్ పరీక్షలకు హాజరుకావచ్చు. అయితే, ప్రవేశ నిబంధనలను సడలించినప్పటికీ, ఎంపికైన అభ్యర్థులకు కఠినమైన శిక్షణ ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షలో ఎంపికైన వారు రెండేళ్ల పాటు ప్రత్యేక శిక్షణ, పర్యవేక్షణలో ఉండాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా ఏడాది పాటు జ్యుడీషియల్ అకాడమీలో సమగ్ర శిక్షణ ఇస్తారు. ఆ తర్వాత మరో ఏడాది పాటు క్లర్క్‌షిప్ చేయాలి. దీనిలో మొదటి ఆరు నెలలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్/జిల్లా సెషన్స్ జడ్జి వద్ద, తర్వాతి ఆరు నెలలు హైకోర్టు జడ్జి వద్ద పనిచేయాల్సి ఉంటుంది. ఈ రెండేళ్ల కాలంలో వారి పనితీరును అంచనా వేసిన తర్వాతే తుది నియామకాన్ని ఖరారు చేస్తారు.2025 నాటి తీర్పు వెలువడి ఇప్పటికే ఏడాది పూర్తయినందున, ఇటీవలి లా గ్రాడ్యుయేట్లు ఏడాది ప్రాక్టీస్ పూర్తి చేసినట్లుగానే భావిస్తామని, దీని కోసం ప్రత్యేక సర్టిఫికెట్ అవసరం లేదని కోర్టు పేర్కొంది. అయితే, 2027 ఏప్రిల్ 1 నుంచి వెలువడే సివిల్ జడ్జి (జూనియర్ జడ్జి) నోటిఫికేషన్లకు మాత్రం ఏడాది అనుభవం తప్పనిసరిగా ఉండాలి. ఈ నూతన విధానం ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుందని, ఆ తర్వాత దీనిని సమీక్షిస్తామని ధర్మాసనం వెల్లడించింది.

# మంథనిలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-24న రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభం

-కమ్యూనిటీ కిచెన్‌లో పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

-ప్రారంభోత్సవ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలి

-పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం , ఆగస్టు 22:

మంథనిలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లుచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంథని పట్టణంలోని గంగాపూరి ప్రాంతంలో ఇస్కాన్ సంస్థ, హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గంగాపూరి ప్రాంతంలో ఇస్కాన్ సంస్థ, హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమ్యూనిటీ కిచెన్‌ను ఆగస్టు 24న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.కమ్యూనిటీ కిచెన్‌లో వంటశాల, ఆహార తయారీ, నిల్వ, తాగునీరు, విద్యుత్, పరిశుభ్రత తదితర సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. కిచెన్‌లో పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నాణ్యమైన ఆహారాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి పార్కింగ్, భద్రత, విద్యుత్, తాగునీరు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో మంథని ఆర్డీవో సురేష్, మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి,మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసిల్దార్ ఆరిపోద్దిన్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## యూపి ఎన్నికల్లో
# పటిష్ట చర్యలు...

మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,ఆగస్ట్22( ప్రజా వీక్షణం ):

ఉత్తరప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్య నేతలకు బులెట్ ప్రూఫ్ జాకెట్లను అందజేశారు. సుమారు 52 మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఒక్కొక్క బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్ ఖరీదు సుమారు 10 లక్షలు ఉన్నట్లు భావిస్తున్నారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, బీఎస్పీ చీఫ్ మాయావతికి కూడా ఆ జాకెట్లను అందజేశారు. భద్రతలో భాగంగా ఈ చర్యలు చేపట్టారు. వీరితో పాటు ఆ జాబితాలో 11 మంది మంత్రులు ఉన్నారు. సంజయ్ నిషాద్, నంద్ గోపాల్ గుప్తా, ఓం ప్రకాశ్ రాజ్‌భర్, బీజేపీ నేత అపర్ణయాదవ్ ఉన్నారు. తొలి దశలో 8 మందికి , రెండో దశలో 44 మందికి జాకెట్లను అందజేశారు. బీజేపీ నేతలు స్వతంత్ర దేవ్ సింగ్, జైవీర్ సింగ్, మహేంద్ర సింగ్‌కు కూడా జాకెట్లు ఇచ్చారు. యూపీలోని సుమారు 98 మంది ఇతర ముఖ్య నేతలకు ప్రత్యేకమైన భద్రతను కల్పించనున్నారు.

## హర్మ్యూజ్‌పై ట్రంప్
# కొత్త మెలిక

మొదటిపేజీ తరువాయి

అయినా సరే ఇరాన్ మాత్రం వెరవడం లేదు. మరోసారి తమను భయపెట్టాలని చూస్తే విధ్వంసకరంగా బదులిస్తామని పేర్కొంది టెహ్రాన్. ఆరు నెలలకు పైగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభాం చూపిస్తోంది ఇరాన్ ? ఇజ్రాయేల్ ? అమెరికా యుద్ధం. అంతర్జాతీయ జల రవాణాలో కీలకమైన హర్మ్యూజ్ జలసంధిపై ఇరాన్ పట్టు వదులుకునేందుకు సిద్ధంగా లేకపోవడం.. అమెరికా మాత్రం ఆ జలసంధిని తమ భూభాగంగా ప్రకటించడం తాజాగా మరింత ఉద్రిక్తతలకు ఆజ్యం పోశాయి.

## డెమొక్రాట్లు గెలిస్తే పన్నులు పెరిగి, ఉద్యోగాలు పోతాయని
# హెచ్చరిక..!

మొదటిపేజీ తరువాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన టారిఫ్‌ల (సుంకాలు) విధానాన్ని బలంగా సమర్థించుకున్నారు. దిగుమతులపై విధించిన సుంకాల వల్లే అమెరికా అత్యంత ధనిక దేశంగా మారిందని, విదేశీ కంపెనీలు తమ తయారీ యూనిట్లను అమెరికాకు తరలించాల్సి వస్తోందని ఆయన స్పష్టం చేశారు.సౌత్ కరోలినాలోని మిర్టిల్ బీచ్‌లో జరిగిన రిపబ్లికన్ పార్టీ ర్యాలీలో ట్రంప్ ప్రసంగించారు. "నాకు అత్యంత ఇష్టమైన పదం టారిఫ్. ఆ పదాన్ని నేను ప్రేమిస్తున్నాను. అది మనల్ని విపరీతంగా ధనవంతుల్ని చేసింది" అని వ్యాఖ్యానించారు. సుంకాల విధానం వల్ల ప్రభుత్వానికి ఆదాయం రావడమే కాకుండా, అమెరికన్లకు ఉద్యోగాలు కూడా లభిస్తున్నాయని ఆయన తెలిపారు.విదేశీ కార్ల తయారీ కంపెనీలకు తాను ఒకటే చెబుతున్నానని ట్రంప్ అన్నారు. "అమెరికాకు కార్లను ఎగుమతి చేయాలంటే 25 శాతం సుంకం కట్టాలి. అది సాధ్యం కాదంటే, ఇక్కడికే వచ్చి మీ కార్ల ఫ్యాక్టరీలను నిర్మించుకోవాలి. ఇప్పుడు సౌత్ కరోలినాలో అదే జరుగుతోంది" అని ఆయన వివరించారు. ఈ విధానం వల్ల దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్ పెట్టుబడులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ విధానాల వల్ల అమెరికాలోకి సుమారు 19.2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయని ట్రంప్ తెలిపారు. దేశవ్యాప్తంగా వందల, వేల సంఖ్యలో ఫ్యాక్టరీలు నిర్మిస్తుండటంతో నిర్మాణ రంగంలో ఉద్యోగాలు భారీగా పెరిగాయని అన్నారు. నవంబర్‌లో జరగనున్న మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లు గెలిస్తే తాను తెచ్చిన పన్ను, వాణిజ్య విధానాలు తలకిందులవుతాయని, పన్నులు పెరిగి, ఉద్యోగాలు పోతాయని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్‌లో రిపబ్లికన్ల నియంత్రణ కొనసాగేందుకు తమ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. డీఎంకే
# సంచలన నిర్ణయాలు..!

మొదటిపేజీ తరువాయి

జిల్లా పార్టీ కార్యదర్శుల పదవికి అత్యధికంగా 70 ఏళ్ల వరకు వయోపరిమితి విధించారు.ఈ పదవుల్లో ఎన్నికైన వారు గరిష్ఠంగా రెండు టర్మ్ లు మాత్రమే కొనసాగేందుకు అవకాశం ఉంటుంది. దీంతో పార్టీ పదవుల్లో కొత్తవారికి అవకాశాలు పెరుగుతాయని భావిస్తున్నారు.స్థానిక సంస్థాగత విభాగాల నిర్మాణం లోనూ డీఎంకే మార్పులు చేసింది. గ్రేటర్ చెన్నై కార్పొరేషన్‌లో ఒక్కో ఏరియా కమిటీ పరిధిలో సగటున 40 వేల మంది ఓటర్లు ఉండేలా నిర్ణయించారు. ఇతర మున్సిపల్ కార్పొరేషన్లలో ఈ సంఖ్యను 30 వేలుగా నిర్ణయించారు. సిటీ కమిటీల పరిధిలో కూడా సగటున 40 వేల మంది ఓటర్లు ఉండేలా తీర్మానం చేశారు.ఈ మార్పులను డీఎంకే ఎంపీ పి. విల్సన్ స్వాగతించారు. ఇవి పార్టీ సంస్థాగత వ్యవస్థలో మంచి నిర్మాణాత్మక సంస్కరణలని, అందరికీ మేలు చేసే నిర్ణయాలని ఆయన పేర్కొన్నారు.



# సంపాదకీయం

## "అన్నం పెట్టడమే కాదు.. ఆరోగ్యకరమైన తరాన్ని నిర్మించాలి!

**రైతు పొలం నుంచి విద్యార్థి పళ్లెం వరకు.. తెలంగాణలో పాఠశాల భోజనానికి కొత్త దిశ**

పాఠశాల భోజనం కేవలం సంక్షేమ పథకం కాదు.. ఒక తరం భవిష్యత్తును నిర్మించే పెట్టుబడి. ఆకలితో ఉన్న విద్యార్థి చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేడు. అందుకే విద్యతో పాటు విద్యార్థి ఆరోగ్యం, పోషకాహారానికి కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. కాలం మారుతున్న కొద్దీ పిల్లలకు కడుపు నింపే భోజనం మాత్రమే కాకుండా ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు, కూరగాయలు, ఆకుకూరలు, పాలు, గుడ్లు వంటి పోషక పదార్థాలు అందేలా పాఠశాల భోజన పథకాలను మరింత బలోపేతం చేయాలి. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలను విస్తరించేందుకు తీసుకుంటున్న చర్యలు సరైన దిశలో ఉన్నాయనే చెప్పాలి. 2026 జూన్‌లో 1,302 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో అల్పాహారం, పాలు, రాగి కార్యక్రమాలను ప్రారంభించే ప్రణాళిక అమల్లోకి రావడం, లక్షలాది విద్యార్థులకు ప్రయోజనం కల్పించే ప్రయత్నం చేయడం ఆహారం--ఆరోగ్యంపై ప్రభుత్వ దృష్టిని సూచిస్తోంది. ఎంపిక చేసిన ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించడం కూడా విద్యార్థుల అవసరాలను విస్తృతంగా చూడాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోంది. అయితే అసలు ప్రశ్న పథకం అమలవుతోందా అనేది కాదు.. పిల్లల పళ్లెంలో నిజంగా నాణ్యమైన పోషకాహారం చేరుతోందా అనేదే. ప్రభుత్వం ఖర్చు చేస్తున్న మొత్తాన్ని లెక్కించడం కంటే ఆ ఖర్చుతో విద్యార్థుల ఆరోగ్యంలో ఎంత మార్పు వస్తోంది అనేది ముఖ్యమైన కొలమానం కావాలి. ఇక్కడే రైతు--విద్యార్థి అనుసంధానం కీలకంగా మారుతుంది. ప్రభుత్వ పాఠశాలలకు ప్రతిరోజూ పెద్ద మొత్తంలో కూరగాయలు అవసరం. మరోవైపు రాష్ట్రంలో వేలాది మంది రైతులు కూరగాయలు పండిస్తున్నారు. రైతు దగ్గర ఉత్పత్తి ఉంది.. పాఠశాలల దగ్గర నిరంతర డిమాండ్ ఉంది. మధ్యలో ఉన్న అనేక మార్కెట్ దశలను తగ్గించి రైతుల నుంచి నేరుగా కూరగాయలు కొనుగోలు చేసే వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేయగలిగితే రైతుకు స్థిరమైన మార్కెట్, విద్యార్థికి తాజా కూరగాయలు అందే అవకాశం ఉంటుంది. ఈ విధానం విజయవంతం కావాలంటే రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, రైతు సంఘాలు, సహకార సంఘాలను భాగస్వామ్యం చేయాలి. పాఠశాలల సంఖ్య, విద్యార్థుల సంఖ్య ఆధారంగా కూరగాయల అవసరాలను ముందుగానే అంచనా వేసి స్థానిక రైతులకు సమాచారం ఇవ్వాలి. కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహించి రైతుల ఖాతాల్లోకి నేరుగా చెల్లింపులు చేయాలి. ముఖ్యంగా పిల్లల ఆహారం కాబట్టి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు. కేంద్ర వంటశాలల ఏర్పాటు ద్వారా పెద్ద స్థాయిలో భోజనాన్ని తయారు చేయడం వల్ల నిర్వహణ ఖర్చులు తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, వంటశాల నుంచి పాఠశాలలకు భోజనం చేరే సమయం పెరిగితే నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. అందువల్ల కేంద్ర వంటశాలలతో పాటు సరైన రవాణా, వేడి ఆహారం సరఫరా, సమయపాలన, పరిశుభ్రత, నీటి నాణ్యత, ఆహార నాణ్యతపై కఠినమైన పర్యవేక్షణ అవసరం. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోనూ అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించడం ముఖ్యమైన నిర్ణయం. 16 నుంచి 18 ఏళ్ల వయసులో ఉన్న విద్యార్థులకు కూడా పోషకాహారం అవసరం. ముఖ్యంగా పేద కుటుంబాల విద్యార్థులు ఆర్థిక కారణాలతో చదువు మానకుండా ఉండేందుకు ఇటువంటి పథకాలు పరోక్షంగా విద్యకు బలాన్నిస్తాయి. విద్యార్థికి మంచి పుస్తకం ఇచ్చి మంచి భోజనం ఇవ్వకపోతే విద్యా వ్యవస్థ అసంపూర్ణంగానే ఉంటుంది. అలాగే మంచి భోజనం ఇచ్చి నాణ్యమైన విద్య అందించకపోయినా ఆశించిన ఫలితం రాదు. ఆహారం, ఆరోగ్యం, విద్య, నైపుణ్యం.. ఈ నాలుగింటినీ ఒకే విధానంలో చూడాల్సిన సమయం వచ్చింది. బడ్జెట్‌లో విద్యకు ఎంత కేటాయించామన్నది మాత్రమే కాదు.. కేటాయించిన నిధులతో పిల్లల జీవితాల్లో ఎంత మార్పు వచ్చిందన్నదే అసలు ప్రశ్న. పాఠశాల భోజన పథకాల్లో పోషకాహార ప్రమాణాలను నిరంతరం పరిశీలించాలి. తల్లిదండ్రుల కమిటీలను పర్యవేక్షణలో భాగస్వామ్యం చేయాలి. కూరగాయల కొనుగోలు, ధరలు, పరిమాణం, చెల్లింపులను డిజిటల్‌గా నమోదు చేసి పారదర్శకతను పెంచాలి. స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు, పప్పులు, చిరుధాన్యాలకు మెనూలో మరింత ప్రాధాన్యం ఇవ్వాలి. తెలంగాణ భవిష్యత్తు కేవలం భారీ ప్రాజెక్టులతోనే నిర్మితం కాదు. ఒక రైతు పండించిన కూరగాయ పాఠశాల వంటగదికి చేరి, అక్కడ తయారైన పోషకాహారం విద్యార్థి పళ్లెంలోకి చేరి, ఆ విద్యార్థి ఆరోగ్యంగా తరగతి గదిలో కూర్చొని మంచి విద్యను పొందినప్పుడు.. అక్కడే నిజమైన అభివృద్ధికి పునాది పడుతుంది. అందుకే పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని కేవలం సంక్షేమ పథకంగా చూడకూడదు. ఇది రైతుకు మార్కెట్.. విద్యార్థికి పోషకాహారం.. కుటుంబానికి భరోసా.. విద్యకు పునాది.. అన్నింటికంటే ముఖ్యంగా తెలంగాణ భవిష్యత్తులో పెట్టుబడి. రైతు పొలం నుంచి విద్యార్థి పళ్లెం వరకు పారదర్శకమైన, నాణ్యమైన వ్యవస్థను నిర్మించగలిగితే సంక్షేమం అభివృద్ధికి ప్రత్యక్ష సాధనంగా మారుతుంది.

**పీట్ల శివకుమార్ - సీనియర్ జర్నలిస్టు**

# శాంతిభద్రతల పరిరక్షణ అందరి బాధ్యత..

## జిల్లా ఎస్పీ జానకి..

**దేవరకద్ర ఆగస్టు 22 ప్రజావిక్షణం**

శాంతి భద్రతల పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ జానకి అన్నారు. శనివారముమహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం కవాతు మైదానంలో జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ అధ్యక్షతన శాంతి కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. రాబోయే పండుగల నేపథ్యంలో జిల్లాలో మత సామరస్యం, శాంతి భద్రతల పరిరక్షణపై విస్తృతంగా చర్చించారు.

**ముఖ్యమైన నిర్ణయాలు సూచనలు:**

యువతకు దిశానిర్దేశం: శాంతి కమిటీ సభ్యులు, మత పెద్దలు యువతకు మార్గదర్శకంగా నిలిచి, వారిలో సామాజిక బాధ్యత మరియు సోదరభావాన్ని పెంపొందించాలి. డీజే నిబంధనలు: అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్‌లు, డీజేలను నియంత్రించాలి. వృద్ధులు, చిన్నపిల్లలు, రోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనల ప్రకారమే వ్యవహరించాలి.

**సోషల్ మీడియా నియంత్రణ:**

ఫేక్ న్యూస్, విద్వేషపూరితమైన లేదా రెచ్చగొట్టే పోస్టులు షేర్ చేసే వారిపై పోలీసులు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. సమాచార వాస్తవికతను నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలి.

**సహకారం అప్రమత్తత:**




ఎలాంటి అనుమానాస్పద సమాచారం లేదా వదంతులు వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి అని ఆమె తెలిపారు. "మత సామరస్యం, ఐక్యత మరియు సోదర భావంతో పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి. అని ఆమె కోరారు. డి. జానకి, ఐపీస్ ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్ బి రత్నం, డీఎస్పీలు, సీఐలు, వీహెచ్‌పీ, ఎంఐఎం, ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు, వివిధ మతాల పెద్దలు, కార్పొరేటర్లు మరియు శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ రైతుల దోపిడీపై అగ్గి రాజేసిన రైతు సంఘం!

## ఏలూరు జిల్లాలో దళారుల అక్రమాలు, కాటాల వద్ద మోసాలపై తీవ్ర ఆందోళన

**ఏలూరు ఆగస్టు 22:(ప్రజా వీక్షణం)**

చెమటోడ్చి పండించిన ఆయిల్ పామ్ రైతులను దళారీ వ్యవస్థ నిలువునా ముంచేస్తోందని, ఏలూరు జిల్లాలో కొన్ని వే-బ్రిడ్జ్ కాటాల వద్ద నవభారత్, గోద్రెజ్ ఫ్యాక్టరీకి వెళ్లే ఆయిల్ పామ్ గెలల విషయంలో దళారులు సాగిస్తున్న ఆగడాలు పరాకాష్టకు చేరాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఏలూరు అన్నే భవనంలో ఆయిల్ పామ్ రైతుల సమస్యలపై వారు మాట్లాడారు. పగటిపూట రైతుల వద్ద సేకరించిన ఫ్రూట్‌ను కాటాల వద్ద పోసి, రాత్రికి రాత్రే దానిపై విచ్చలవిడిగా నీళ్లు కొడుతూ (వాటరింగ్) బరువు పెంచుతున్నారని, ఆ తర్వాతే ఆ లోడును ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారని చెప్పారు. గెలల్లో నీటి శాతం ఎక్కువగా ఉందనే సాకుతో ఫ్యాక్టరీ యాజమాన్యం ఆయిల్ పామ్ గెలల ధరను తగ్గించి వేస్తున్నాయని చెప్పారు. దళారులు నీళ్లు కొట్టి దండుకున్న లాభాలకు, ఆయిల్ పామ్ రైతులు బలైపోతున్నారు. ఈ దళారుల దగా కారణంగా గత నెలలోనే టన్నుకు రూ. 450 చొప్పున ధర తగ్గి రైతులు నష్టపోయారని చెప్పారు. కష్టపడి పంట పండించిన రైతుకు నష్టం మిగులుతుంటే, మధ్యలో ఏమీ చేయని దళారులు మాత్రం



జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు. రైతుల శ్రమను దోచుకుంటున్న వే-బ్రిడ్జ్ కాటాల నిర్వాహకులు, దళారులపై ఉద్యాన, తూనికలు, కొలతలు శాఖల అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాటాల వద్ద అక్రమంగా నీళ్లు కొట్టే విధానానికి స్వస్తి పలికేలా నిరంతరం తనిఖీలు చేపట్టాలన్నారు. దళారుల మోసాల వల్ల రైతులకు జరిగిన నష్టాన్ని భర్తీ చేసి, ఆయిల్ పామ్ రైతుకు ప్రభుత్వం నిర్ణయించిన ధర అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పచ్చి గెలలు పేరుతో ఆయిల్ పామ్ ఫ్రూట్ ఏరివేత ఆపాలని కోరారు. పెదవేగి ఆయిల్ ఫెడ్ నూతన కర్మాగారం నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని, తద్వారా ఓ.ఈ.ఆర్ సమస్యను పరిష్కరించాలన్నారు. ఆయిల్ పామ్ రైతుల సమస్యలపై భవిష్యత్తులో ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని, అందుకు రైతాంగం సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

# సర్ సిల్క్ కూరగాయల వ్యాపారులకు ఊరట.. సమస్య పరిష్కారానికి చైర్మన్ హామీ...

**సిర్పూర్ కాగజనగర్ ప్రతినిధి: ఆగస్టు 22( ప్రజా వీక్షణం న్యూస్ )**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్: సర్ సిల్క్ ప్రాంతంలో గత 20 ఏళ్లుగా కూరగాయల వ్యాపారంతో జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల సమస్యపై సానుకూల చర్చలు జరిగాయి. తమ జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ మాలి సంక్షేమ సంఘం కాగజ్‌నగర్ మండల అధ్యక్షుడు విజయ్, జనరల్ సెక్రెటరీ వసాకే హన్మంతు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాలి సంఘం పెద్దలు, చిరు వ్యాపారులు, రైతులు మున్సిపల్ చైర్మన్ షేక్ సహిన్ సుల్తానాను కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు జ్యోతి, బాబురావు, రాజు, తాజ్, సూరజ్ వ్యాపారుల సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. మాలి సంఘం పెద్దలు దస్తగిరి, నాందేవ్, శ్రీకాంత్తో పాటు పలువురు కూరగాయల వ్యాపారులు, రైతులు తమ ఇబ్బందులను వివరించి, జీవనోపాధికి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ నిర్మాణాలు, ఆక్రమణల తొలగింపునకు చర్యలు,కూరగాయల మార్కెట్‌లో అక్రమంగా నిర్మించిన కట్టడాలు, ఆక్రమణలను వారం రోజుల్లో తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ షేక్ సహిన్ సుల్తానా హామీ ఇచ్చారు. అప్పటివరకు కూరగాయల వ్యాపారులు రామ్ మందిర్ టెంపుల్ పక్కన వ్యాపారం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. శాశ్వత మార్కెట్ ఏర్పాటుకు హామీ అలాగే హెల్పర్ వెల్ఫేర్ గ్రౌండ్ సమీపంలోని స్థలం వ్యాపారులకు అనుకూలంగా ఉంటే అక్కడ ప్రత్యేకంగా కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ



ఇచ్చారు. మార్కెట్ ఏర్పాటు చేసిన అనంతరం వ్యాపారులకు తాగునీటి నల్లాలు, మరుగుదొడ్లు, లైటింగ్‌తో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. చైర్మన్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి స్పష్టమైన హామీలు ఇవ్వడంతో చర్చలు విజయవంతంగా ముగిశాయి. తమ 20 ఏళ్ల జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా పరిష్కారం చూపేందుకు ముందుకు వచ్చిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు చిరు కూరగాయల వ్యాపారులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# " సుఖ వ్యాధులు - హెచ్ ఐ వి " ఎయిడ్స్ పై విస్తృత అవగాహన ప్రచార కార్యక్రమం

**బాపట్ల : ఆగష్టు 22 ( ప్రజా వీక్షణం )**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి పర్యవేక్షణలో గ్రామ సిరి ఎన్ జివో బాపట్ల వారి నిర్వహణలో శనివారం " సుఖ వ్యాధులు – హెచ్ ఐ వి " ఎయిడ్స్ పై విస్తృత అవగాహన ప్రచార కార్యక్రమం యడవల్లి ప్రసాద్ కళాజాత బృందం వారిచే బాపట్ల పట్టణం ఓల్డ్ బస్టాండ్ సెంటర్ నందు హెచ్ ఐవి ఎయిడ్స్ పై కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఐవి ఏలా వస్తుంది? ఏలా రాదు ? హెచ్ ఐవి బాధితులను వివక్ష చూపకూడదు. అలాగే 2017 హెచ్ ఐవి చట్టం గురించి మొదలగు అంశములపై కళాకారులు నాటిక రూపంలో పాటల ద్వారా ప్,ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల ఏరియా హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్స్, ఎ ఎన్ ఎమ్ లు మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# బాపట్ల పట్టణం 1వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం

**బాపట్ల : ఆగష్టు 22 ( ప్రజా వీక్షణం )**

బాపట్ల పట్టణం 1వ వార్డు బేతనీ కాలనీ లోని 45వ బూత్ నందు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశానుసారం ఇంటింటికి తెలుగుదేశం డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా బూతు లో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రతి ఒక్కరికి వివరిస్తూ కుటుంబ సభ్యుల ఫోటోలు మై టీడీపీ యాప్ లో అప్లోడ్ చేశారు. 45వ బూతు లో 364 కుటుంబాలు ఉన్నాయి. ఈరోజుతో 45వ బూతు లో 364 కుటుంబాలను విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి ఆంద్రయ్య,బాపట్ల పార్లమెంటు మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని జీవన్,బాపట్ల పార్లమెంట్ కార్యదర్శి కూచిపూడి ఝాన్సీ రాణి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటీ హైమావతి,బాపట్ల పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ నజ్మా,పల్లం జీవన్,పసుమర్తి ఆనంద్,షాక తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఏపీ నిట్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ కె.వి. కృష్ణారావు నియామకం

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 22 (ప్రజా వీక్షణం)

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) డైరెక్టర్‌గా ఐఐటీ బాంబేలో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ప్రొఫెసర్ కె.వి. కృష్ణారావు నియమితులయ్యారు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ఆదేశాల మేరకు కేంద్ర విద్యాశాఖ ఉన్నత విద్యా విభాగం ఆగస్టు 19న నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రొఫెసర్ కృష్ణారావు బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఐదేళ్ల వరకు పదవిలో కొనసాగనున్నారు. ప్రొఫెసర్ కృష్ణారావుకు రవాణా వ్యవస్థల ఇంజినీరింగ్, పట్టణ రవాణా ప్రణాళిక రంగాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా బోధన, పరిశోధన అనుభవం ఉంది. ఈయన కాకినాడ లోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం (జేఎన్‌టీయూ) నుంచి 1984లో సివిల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు. 1986లో మద్రాస్‌లోని భారతీయ సాంకేతిక విద్యా సంస్థ (ఐఐటి) నుంచి రవాణా ఇంజినీరింగ్‌లో మాస్టర్స్, పట్టణ రవాణా ప్రణాళికలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. 1996లో ఐఐటీ బాంబేలో చేరిన ఈయన సివిల్ ఇంజినీరింగ్ విభా గంలో ప్రొఫెసర్ గా సేవలందిస్తున్నారు. వివిధ కీలక పరిపాలనా బాధ్యతలు నిర్వహించిన ఈయన స్థిరమైన పట్టణాభివృద్ధి, రవాణా ప్రణాళిక, ప్రయాణ ప్రవర్తన నమూనాలు, ట్రాఫిక్ రూపకల్పన, విశ్లేషణ, రహదారి నిర్వహణ తదితర అంశాలపై పరిశోధనలు సాగించారు. ప్రొఫెసర్ కృష్ణారావు పరిశోధన, బోధన రంగాల్లో చేసిన విశేష కృషికిగాను ఐఐటీ బాంబే ఎక్సలెన్స్ ఇన్ టీచింగ్ అవార్డులను 2008, 2012, 2016 లో అందుకున్నారు. ఇప్పటి వరకు 20 మంది డాక్టరేట్ పరిశోధకులకు మార్గదర్శకత్వం వహించారు. 100 మందికి పైగా సాంకేతిక విద్యార్థుల పరిశోధనలకు దిశా నిర్దేశం చేశారు. ఈయనకు అంతర్జాతీయ స్థాయి పరిశోధనా పత్రికలు, సదస్సుల్లో అనేక పరిశోధనా ప్రచురణలు ఉన్నాయి. భారతదేశానికి అనువైన రహదారి సామర్థ్య ప్రమాణాల రూపకల్పనలో ఈయన కీలకంగా పనిచేశారు. ముంబై, నవీ ముంబై, పూణే మెట్రో రైలు వ్యవస్థల మాస్టర్ ప్లాన్ల తయారీలోనూ, ముంబై మహానగర ప్రాంతంలో ప్రతిపాదిత ప్రయాణికుల జల రవాణా వ్యవస్థల ప్రణాళికలోను ప్రొఫెసర్ కృష్ణారావు విశేష సేవలందించారు. ప్రొఫెసర్ కృష్ణారావు ఐఐటి బాంబేలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా, పట్టణ శాస్త్రం, ఇంజనీరింగ్ కేంద్రం అధిపతిగా, అసోసియేటెడ్ డీన్, డీన్, డిప్యూటీ డైరెక్టర్ తదితర ఉన్నత పరిపాలన బాధ్యతలు సైతం సమర్థవంతంగా నిర్వర్తించారు. రవాణా ఇంజినీరింగ్, మౌలిక వసతుల ప్రణాళిక రంగాల్లో విస్తృతమైన విద్యా,



పరిశోధనా, పరిపాలనా అనుభవం ఉన్న ప్రొఫెసర్ కృష్ణారావు నియామకం ఏపీ నిట్ అభివృద్ధికి మరింత ఉపయోగపడనుంది. ప్రొఫెసర్ కృష్ణారావు త్వరలోనే ఏపీ నిట్ డైరెక్టర్ గా భాద్యతలు చేపట్టనున్నారని అధికారులు వివరించారు.

# బంద్ కు సహకరించండి..

దేవరకద్ర ఆగస్టు 22 ప్రజావిక్షణం

ఈనెల 24 నుంచి జరిగే బంద్ కు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలని ఆటో యూనియన్ నాయకులు కోరారు. శనివారం దేవరకద్ర శ్రీ వీర గురు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో. కమాండర్ అసోసియేషన్ జీపు.. దేవరకద్ర మరియు మరికల్. ఉన్న అన్ని. జీపులు.. జీపు యూనియన్ అధ్యక్షులు.. ఆంజనేయులు భవాని.ఇమ్రాన్, మరికల్ జీప్.. అసోసియేషన్ అధ్యక్షులు.జావీద్ కృష్ణారెడ్డి. రాష్ట్ర వ్యాప్తంగా. ఈనెల 23 తారీకు అర్ధరాత్రి నుంచి 24 తారీకు. ఆటోల నిరవధిక బంధు కు మద్దతు ఇవ్వాలని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కే రాము. ప్రధాన కార్యదర్శి జేఏసీ. మహబూబ్నగర్ జిల్లా ఆటో యూనియన్ కోట్ల రామకృష్ణ. ప్రధాన కార్యదర్శి దేవరకద్ర ఆటో యూనియ న్ మరియు ఆటో డ్రైవర్లు భీమా చారి రాఘవేంద్ర అంజి. తదితరులు పాల్గొన్నారు.




# ఆశా వర్కర్ల పని భారాన్ని తగ్గించాలి

## సిఐటియు బాపట్ల జిల్లా కార్యదర్శి....ఎన్.బాబురావు

బాపట్ల : ఆగస్టు 22 ( ప్రజా వీక్షణం )

బాపట్ల జిల్లాలో ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ (సీ ఐ టీ యు ) ఆధ్వర్యంలో శనివారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఎస్.విజయమ్మ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు,సంబంధిత అధికారులు కలిసి జాయింట్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఖాళీ పోస్టుల భర్తీ, సిమ్ రీఛార్జ్ సమస్య, ఆన్‌లైన్ యాప్‌లతో పాటు ఫిజికల్ రికార్డులు రాయాలంటూ ఇస్తున్న అదనపు పని భారం, సచివాలయాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కూర్చోబెట్టి సంతకాలు చేయించడాన్ని నిలిపివేయడం, ఏ ఎన్ సీ ఫాలోయింగ్ పేరుతో జీతాలు నిలిపివేస్తామని చేస్తున్న బెదిరింపులను ఆపడం,కొత్త బాపట్ల జిల్లా ప్రాతిపదికన ఒకే తేదీన జీతాలు చెల్లించడం, ఎన్ పీ సీ ఐ లింక్ సాంకేతిక సమస్యను పరిష్కరించి కేంద్ర ప్రభుత్వం అందించే రూ.2,800/- వాటా రెగ్యులర్ వేతనం జమ అయ్యే ఖాతాలోనే జమ అయ్యేలా చూడడం వంటి ప్రధాన సమస్యలను యూనియన్ నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.బాబూరావు మాట్లాడుతూ.....క్షేత్రస్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలపై అనవసరమైన పనిభారం, అధికారుల ఒత్తిడి మరియు వేధింపులు పెరగడం ఆందోళనకరమన్నారు.ఆశా కార్యకర్తల సమస్యలను అధికారులు సానుకూలంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను జనాభా ప్రాతిపదికన వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.సీఐటీయూ నాయకులు కె.శరత్ యం.కిరణ్ మాట్లాడుతూ,ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య పనిచేయాల్సిన వారని,



వారిని రోజంతా సచివాలయాల్లో కూర్చోబెట్టి సంతకాలు చేయించడం వంటి విధానాలను నిలిపివేయాలని కోరారు. ఆన్‌లైన్ పనులతో పాటు అదనంగా ఫిజికల్ రికార్డులు నిర్వహించాలంటూ ఇస్తున్న అనవసరమైన పనిభారాన్ని తగ్గించాలని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ బాపట్ల జిల్లా అధ్యక్షురాలు డి. ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శి యం.వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ, ఆశా కార్యకర్తల సమస్యలను అధికారులు సానుకూలంగా పరిష్కరించాలని కోరారు. జీతాల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఎన్ పీ సీ ఐ సిమ్ రీఛార్జ్ వంటి సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.జాయింట్ మీటింగ్‌లో అధికారులు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు లేవనెత్తిన సమస్యలను బాపట్ల జిల్లా డిఎంహెచ్ఓ ఎస్.విజయమ్మ మాట్లాడుతూ పరిశీలించి,సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు, సంబంధిత అధికారులు,ఆశా కార్యకర్తలు సౌభాగ్యం,వాణి,శారద, సుమతి,జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం రాజా ఆసుపత్రిలో వైద్యుల అద్భుతం.. అరుదైన శస్త్రచికిత్సతో మహిళా ప్రాణాలు కాపాడిన డాక్టర్ ఎమ్.రాజేష్ రెడ్డి !

## మహిళ కడుపులో నుంచి 8 కిలోల భారీ కణితి తొలగింపు!

జంగారెడ్డిగూడెం ఆగష్టు 22(ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలోని రాజా ఆసుపత్రి మరోసారి తన వైద్య నైపుణ్యాన్ని చాటుకుంది. నెలల తరబడి నరకయాతన పడుతున్న ఓ మహిళ ప్రాణాలపైకి తెచ్చిన 8 కిలోల భారీ కణితిని వైద్యులు శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా తొలగించి ఆమెకు పునర్జన్మ ప్రసాదించారు. గత కొన్ని నెలలుగా కడుపునొప్పి, భరించరాని అసౌకర్యంతో క్షణకొండ నరకం అనుభవిస్తున్న ఆ మహిళకు, ఈ భారీ కణితే ప్రధాన కారణమని వైద్యులు నిర్ధారించారు. రాజా ఆసుపత్రి నిపుణులైన జనరల్ సర్జన్ డాక్టర్ రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సంక్లిష్టమైన శస్త్రచికిత్సను ఎంతో సాహసోపేతంగా నిర్వహించారు. శస్త్ర చికిత్స విజయవంతంగా ముగియ డంతో కణితిని పూర్తిగా తొలగించామని, ప్రస్తుతం బాధితురాలు కోలుకుంటోందని, ఆమె ఆరోగ్య పరిస్థితి పూర్తి నిలకడగా ఉందని ఆసుపత్రి వర్గాలు స్పష్టం చేశాయి. కణితి తొలగించబడటంతో ఆ మహిళ, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. "ప్రాణాపాయ స్థితిలో ఉన్న మా మనిషిని దేవుడిలా వచ్చి కాపాడారు. ఇంతటి భారీ కణితిని ఎంతో జాగ్రత్తగా తొలగించిన డాక్టర్ రాజేష్ రెడ్డి కి, అలాగే అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రాణం నిలబెట్టిన రాజా ఆసుపత్రి యాజమాన్యానికి మా కుటుంబం తరపున జీవితాంతం రుణపడి ఉంటాం." అంటూ కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపిన రోగి కుటుంబ సభ్యులు



# గోకుల తిరుమల పారిజాతగిరిలో వైభవంగా శనివారపు పూజలు.. భక్తుల రద్దీతో మార్మోగిన ఆలయం





**- రూ. 1,11,900/- ఆదాయం సమకూర్చిన ఈవో మాణికల రాంబాబు**

**- భక్తుల సౌకర్యార్థం 2 ఎకరాల నూతన కార్ పార్కింగ్ ప్రారంభం**

జంగారెడ్డిగూడెం, ఆగస్టు 22 (ప్రజా వీక్షణం):

గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు మరియు అయ్యప్ప స్వాముల గోవింద నామస్మరణతో పరిసరాలు మార్మోగాయి. శనివారం కావడంతో వేకువజామునే సుప్రభాత సేవ, తోమాల సేవ, ఆరాధన, బాల భోగ నివేదన ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నల్లూరు ఆచార్యులు స్వామివారిని విశే షంగా అలంకరించి ప్రత్యేక దర్శనాలు, అష్టోత్తర పూజలు జరిపించారు. ఉదయం 6 గంటల నుండి ఆలయ గార్డెన్ లో గిరి ప్రదక్షిణ మార్గంలో వరాహ స్వామి దర్శనం అనంతరం, కంకణధారణతో భక్తులు ఏడుకొండలు కాలినడకన చేరుకున్నారు. విచ్చేసిన భక్తుల కోసం ఆలయ చైర్మన్ అల్లూరి రామకృష్ణ, కార్యనిర్వహణ అధికారి ప్రత్యేక దర్శన మరియు ప్రసాద ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఇక భక్తుల వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఆలయం వెనుక ప్రాంగణంలో నూతనంగా రెండు ఎకరాల విశాలమైన స్థలాన్ని శుభ్రం చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఈరోజు కార్ పార్కింగ్ సేవలను అధికారికంగా ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లూరి రామకృష్ణ, ధర్మకర్తలు కన్నా కృష్ణ, అన్నప్రగడ వీర రాఘవరావు, కొప్పుల నాగ సురేంద్ర, ఆరేపల్లి నాని, వడిగల్ల కుమారి, దండు భవాని, ప్రియాంక, దివ్య ప్రసన్న, ముప్పిడి భాను, మడ్డి ప్రసాద్ మరియు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అబ్బీన దత్తాత్రేయ, రెడ్డి రంగప్రసాద్, వాసవి సాయి నగేష్, కూచిపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ పవిత్ర సందర్భం నందు వేలాదిగా విచ్చేసిన భక్తులందరికీ చల్లవారిగూడెం శ్రీ పరిమి వెంకట్రావు దంపతులు, కాకర్ల రమేష్ దంపతులు ఘనంగా అన్నదానం నిర్వహించారు. అలాగే జంగారెడ్డిగూడెం సూర్యతేజ హాస్పిటల్ వారు ప్రసాద వితరణ అందించారు. ఈ సందర్భంగా దాతలందరికీ శ్రీస్వామి వారి శేష వస్త్రాలు, ప్రసాదాలతో ఆలయ అధికారులు సన్మానం చేశారు. అలాగే పూజా టిక్కెట్లు, ప్రసాదాల విక్రయాలు, విరాళాలు మరియు అన్నదాన విరాళాల ద్వారా మొత్తం రూ. 1,11,900/- ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి మాణికల రాంబాబు తెలియజేశారు.

# బాపట్ల పర్యాటక విశేషాలను ప్రపంచానికి చాటేలా 'బే ఆఫ్ బాపట్ల'

బాపట్ల : ఆగస్టు 22 ( ప్రజా వీక్షణం )

బాపట్ల సూర్యలంక సముద్ర తీరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అన్ని హంగులతో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామాన వెంకట శివన్నారాయణ అన్నారు. శనివారం పట్టణంలోని శృంగారపురంలో 'బే ఆఫ్ బాపట్ల' అంతర్జాల స్థల రూపకర్త విన్నకోట చాందిని శ్రీ ని జనసేన పార్టీ నాయకులు శివన్నారాయణ, మెగా యూత్ ఫోర్స్ స్టేట్ కో కన్వీనర్ తేజా ఆధ్వర్యంలో దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో రాష్ట్ర పర్యాటక రంగం గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందుతోందన్నారు. బాపట్ల జిల్లా పర్యాటక విశేషాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసేలా 'బే ఆఫ్ బాపట్ల' అంతర్జాల స్థలాన్ని రూపొందించడం బాపట్లకే గర్వకారణమన్నారు. చాందిని శ్రీ భవిష్యత్తులో మరిన్ని వినూత్న ఆవిష్కరణలు చేపట్టి బాపట్లకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మెగా యూత్ ఫోర్స్ రాష్ట్ర కన్వీనర్ తేజా, మనాలి చైతన్య, పిట్టలవానిపాలెం మండల అధ్యక్షుడు దాదా, జిడుగు మాధురి, జ్యూస్ శ్రీను, శివయ్య, సత్యనారాయణ, వెంకటరావు, కామిశెట్టి సాయిబాబు, సాయిరాం ప్రసాద్‌తో పాటు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థుల భవిష్యత్తుకు వేణుగోపాల్ బాట...

### విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ..

### చిన్నారులకు బ్యాగులు, దంత పరీక్షలు...

సిర్పూర్ కాగజనగర్ ప్రతి నిధి: ఆగస్టు 22( ప్రజావీ క్షణం న్యూస్ )

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ మండలం బారెగూడ: గ్రామంలోని చిన్నారుల విద్య, ఆరోగ్య సంక్షేమానికి సర్పంచ్ శ్రీ కోట వేణుగోపాల్, ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆయన విజ్ఞప్తి మేరకు జే కే పేపర్ మిల్లు, స్పర్శ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేయడంతో పాటు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు.జే కే పేపర్ మిల్లు ఎచ్ ఆర్ ఉ ఏ ఆ ర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డా. కీర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి టూత్ బ్రష్‌లు, పేస్ట్‌లు అందించారు. దంత సంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వేణుగోపాల్ మాట్లాడుతూ.. చిన్నారుల చదువుకు అవసరమైన సామగ్రితో పాటు వారి ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం తమ లక్ష్యమన్నారు. గ్రామ మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ అందించిన జె కే పేపర్ మిల్లు, స్పర్శ్ ఫౌండేషన్ ప్రస్తుతం విద్యార్థులకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజల సంక్షేమానికి సంస్థలు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఫౌండేషన్ సభ్యులను సర్పంచ్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, ఉపసర్పంచ్ వెంకటేష్, ట్రస్ట్ సభ్యులు సుశీల, శివ, ఉపాధ్యాయులు సింహాచలం, స్వప్న, వార్డు సభ్యులు హరీష్, మాజీ వార్డు సభ్యులు హన్మంతు, బాపూరావు తదితరులు పాల్గొన్నారు.







## సైబరాబాద్‌లో షీ టీమ్స్ నిఘా.. 18 మంది పట్టివేత

### 109 డికాయ్ ఆపరేషన్లు.. 25 ఫిర్యాదులు..

### 32 కుటుంబాలకు కౌన్సెలింగ్

హైదరాబాద్, ఆగస్టు 22, (ప్రజా వీక్షణం) :

మహిళలు, బాలల భద్రతకు సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 15 నుంచి 21వ తేదీ వరకు షీ టీమ్స్ విస్తృతంగా డికాయ్ ఆపరేషన్లు నిర్వహించి, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర చర్యలకు పాల్పడుతున్న 18 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మొత్తం 109 డికాయ్ ఆపరేషన్లు నిర్వహించిన పోలీసులు 17 పెట్టీ కేసులు నమోదు చేసి నిందితులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇదే సమయంలో మహిళల నుంచి వివిధ మార్గాల ద్వారా 25 ఫిర్యాదులు అందగా, వాటిలో మూడు ఫిర్యాదులపై పెట్టీ కేసులు నమోదు చేసి, మిగిలిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు సైబరాబాద్ పోలీసులు వెల్లడించారు.మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రెండు పీఐటీఏ కేసుల్లో ఇద్దరు బాధితులను రక్షించి, నలుగురు నిందితులను అరెస్టు చేశారు. మరో జేజే యాక్ట్ కేసులో ఇద్దరు బాలురను రక్షించి, ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మహిళలు, చిన్నారుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.కుటుంబ సమస్యల కారణంగా భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదాలను పరిష్కరించేందుకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు, సీడీఈడబ్ల్యూ కేంద్రాల ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో 32 కుటుంబాలను తిరిగి ఒక్కటిగా చేసినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ కలహాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు కౌన్సెలింగ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మహిళలు, బాలల భద్రతతో పాటు మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మిక వ్యవస్థ, స్టాకింగ్, బిచ్చమెత్తడం, సైబర్ బుల్లీయింగ్, సైబర్ మోసాలు తదితర అంశాలపై ఏహెచ్‌టీయూ, షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో



సుమారు 4,974 మంది పాల్గొన్నారు. మహిళల కోసం 181 హెల్ప్‌లైన్, చిన్నారుల కోసం 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, అత్యవసర సేవల కోసం 100/112, సైబర్ నేరాల ఫిర్యాదులకు 1930 నంబర్లను వినియోగించుకోవాల్సిన అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించారు.యువతలో వ్యక్తిగత భద్రత, సైబర్ భద్రత, పౌర బాధ్యతలపై చైతన్యం కల్పించేందుకు సైబరాబాద్ పోలీసులు, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 20న గౌలిదొడ్డిలోని ది శ్రీరామ్ అకాడమీలో నిర్వహించిన క్లబ్ ఫార్మేషన్ డే కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌సీఎస్‌సీ డైరెక్టర్ రష్మి విద్యార్థులకు పౌరస్పృహ, సమాజ భాగస్వామ్యం, సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. షీ టీమ్స్ ఎస్‌ఐ వెంకటేశ్ వ్యక్తిగత భద్రత, తోటి విద్యార్థుల పట్ల అప్రమత్తత, ఆన్‌లైన్ భద్రత, అసురక్షిత పరిస్థితులపై ధైర్యంగా స్పందించాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ వనితా దాట్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు, పట్టుదల, సామాజిక బాధ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. డిజిటల్ భద్రత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక కార్యక్రమాలు, తోటి విద్యార్థుల సంక్షేమంలో యువత చురుకుగా పాల్గొనాలని కార్యక్రమంలో సూచించారు. బాధ్యతాయుతమైన యువతే సురక్షితమైన సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించగలదని పోలీసులు పేర్కొన్నారు.

## గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి, మెరుగైన ఉపాదే

## కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 22 (ప్రజా వీక్షణం)

గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి, ప్రజలకు ఉన్నత జీవన ప్రమాణాలకోసం మెరుగైన ఉపాధి కల్పనే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. పెంటపాడు మండలంలోని మౌంజిపాడు గ్రామంలో శనివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.పి4 కార్యక్రమంలోభాగంగా దాతల సహకారంతో రూ.5 లక్షలతో అభివృద్ధి చేసిన స్వర్ణ గ్రామ కార్యాలయం, అంగన్వాడీ పాఠశాలనుప్రారంభించారు. జల జీవన్ మిషన్‌లో రూ.64 లక్షల వ్యయంతో నిర్మించిన ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్, పైప్‌లైన్ లను ప్రజలకు అంకితం చేశారు. రూ.10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మైక్రో ఫిల్టర్ యూనిట్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూగ్రామాభివృద్ధికోసం కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు. గ్రామంలోని కొంతమంది యువత, పెద్దలు కొందరు రాజకీయ నాయకుల మాయమాటలు, దుష్ప్రచారాన్ని నమ్మకుండా వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. గ్రామస్థులు పరస్పరం సహకరించుకునే మంచి సంస్కృతిని పరిరక్షించుకోవాలని తెలిపారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న గ్రామ పెద్దలు, దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెయింటింగ్, కూలి పనులు చేసుకునే వారు గ్రామాభివృద్ధికి రూ వెయ్యి కప్పున విరాళంగా ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. మౌంజీపాడు గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఇప్పటివరకు రూ.2.07 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. మరో రూ.40 లక్షల విలువైన పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రూ.14.16 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శాంక్షన్ వచ్చిందని, అవి టెండర్ దశలో ఉన్నాయన్నారు. గ్రామంలోని అన్ని రోడ్ల అభివృద్ధితో పాటు పూర్తి స్థాయిలో మౌలిక వసతుల కల్పనకు బాధ్యత తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లపై దృష్టి పెట్టారని , మంత్రి నారా లోకేష్ ఉన్నత విద్యా ప్రమాణాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు త్వరలో పూర్తవుతుందని అన్నారు. గత వైసిపి అవినీతి, అసమర్థత పాలనతో



రాష్ట్రాన్ని ఆర్థికంగా ఇబ్బందుల్లోకి నెట్టడంతో పాటు పరిపాలనా వ్యవస్థను దెబ్బతీశారని ఆరోపించారు. మద్యం, ఇసుక, గ్రామాల్లో దోపిడీ జరిగిందని విమర్శించారు. రాజకీయ నిరుద్యోగులు పనిలేక విమర్శలు చేస్తున్నారన్నారు. కొందరు అమాయకత్వంతో ఇంకా వైసిపి జెండాలు మోస్తున్నారని, వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వెనుకడుగు వేయబోమని స్పష్టం చేశారు. గ్రామానికి ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మెయిన్ పైప్ లైన్ పనులు పరిశీలించిన నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం

చిలకలూరిపేట : ఆగస్టు 22 ( ప్రజా వీక్షణం )

పురపాలక సంఘ పరిధిలోని వాటర్ ప్లాంట్ నుంచి కబేళా రోడ్డులోని వాటర్ ట్యాంక్ నింపే పాత పంపింగ్ మెయిన్ పైప్ లైన్ మార్చి నూతన నూతన పైప్ లైన్ అమర్చే పనుల కారణంగా పట్టణంలోని కొన్ని ప్రాంతాలకు ఐదు రోజుల పాటు నీటి సరఫరా నిలిచిపోతుందని మునిసిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు ప్రకటన నేపథ్యంలో స్థానిక సంజీవనగర్ నేషనల్ హైవే సర్వీస్ రోడ్డు వద్ద నూతన పైప్ లైన్ వేస్తున్న ప్రాంతాన్ని శనివారం ఉదయం నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం పరిశీలించారు..మునిసిపల్ టైగర్ వాక్ కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలో పర్యటన చేస్తున్నట్టు తెలిపారు..కమిషనర్,డిఈ సత్వరం స్పందించి పని వేగవంతం చేయడంఅభినందనీయం అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారులు పనితీరు స్పందనబాగుందన్నారు.రెండు రోజుల్లో పనులు పూర్తి చేసి మోమిన్ బజార్,ఇస్లాం పేట, గుర్రాల చావిడి, తూర్పుమాలపల్లి,కబేళా బజార్,పాక్షికంగా రూత్ డైక్మెన్ కాలనీ ప్రాంతాల ప్రజలకు కుళాయిల ద్వారా నీటి సరఫరా పునరుద్ధరణ చేయాలి అన్నారు.వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రభుత్వ బడికి రక్షణ కరువు







### - కూలిపోయిన ప్రహరీ గోడ

### - పెరిగిన పిచ్చి మొక్కలు

### - దోమలతో విద్యార్థుల బేజార్

### - పట్టించుకోని విద్యాశాఖ

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 22(ప్రజా వీక్షణం):

ఒక దిక్కు ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ కొందరి అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తుంది. కొన్ని ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయంగా నిలుస్తున్నాయని ఆరోపణలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొత్తగూడెం పట్టణంలో రైటర్ బస్తీ ఏరియాలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రక్షణ కరువైంది . ముఖ్యంగా ఈ పాఠశాలకు ప్రహరీ గోడ కూలిపోయి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు మరమ్మత్తులకు నోచుకోని పరిస్థితి నెలకొంది. ప్రహరీ గోడ కూలిపోయిన చోట పెద్దపెద్ద పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా కనిపిస్తుంది. ఈ చెట్లు పెరుగుదల వల్ల విష సర్పాలు కూడా సంచరిస్తున్నాయి. అంతేకాకుండా పాఠశాల ఆవరణలో కూడా మొక్కలతోపాటు గడ్డి సైతం పెరిగి కనిపిస్తుంది. పాఠశాల భవనంపై పిచ్చి చెట్లు పెరుగుతున్నాయి. పాకురు పట్టిన కారణంగా చెట్ల పెరుగుదలకు కారణమవుతుంది. పాఠశాల గదులు రంగులు వెలిసిపోయి కళ తప్పయి. పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా పాఠశాలకు రక్షణగా ఉండే ప్రహరీ గోడను నిర్మించి పాఠశాల భవనానికి రంగులు వేయడంతో పాటు ప్రధాన సమస్యలను పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## చురుకుగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు..

దేవరకద్ర ఆగస్టు 22 ప్రజా విక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికులు చురుకుగా పనులు చేస్తున్నారు. ప్రతిరోజు తెల్లవారుజామున గ్రామాన్ని కార్మికులు శుభ్రం చేస్తున్నారు. ఎక్కడ కూడా చెత్తాచెదారం ఉండకుండా వాటిని శుభ్రం చేస్తున్నారు. కార్మికుల కూడా ప్రభుత్వము వేతనాలు పెంచాలని కార్మికులు కోరుతున్నారు. గతంలో గ్రామపంచాయతీ ఉన్నప్పటి నుంచి అవే వేతనాలు ఇప్పుడు ఇస్తున్నారని ఇప్పుడు మున్సిపాలిటీ అయినందుకు వేతనాలు కాస్త ఎక్కువ ఇచ్చేందుకు అధికారులు ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.



# ఐఫోన్ ఈఎంఐ గొడవతో తీవ్ర విషాదం:...





## కొండపై నుంచి దూకిన యువకుడు.. కాపాడబోయి లోయలోపడి తల్లిదండ్రులు మృతి

ఛత్రపతి శంభాజీనగర్ (మహారాష్ట్ర):ఆగష్టు 22(ప్రజా వీక్షణం)

మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలో అత్యంత హృదయవిదారకమైన ఘటన చోటుచేసుకుంది. ఐఫోన్ ఈఎంఐ చెల్లించే విషయంలో తలెత్తిన చిన్న గొడవ ఏకంగా ఒకే కుటుంబంలోని ముగ్గురి ప్రాణాలను బలిగొంది. కంటికి రెప్పలా పెంచుకున్న కొడుకును ప్రాణాలతో కాపాడుకోవడానికి తల్లిదండ్రులు చేసిన సాహస ప్రయత్నం విఫలమై, చివరకు ముగ్గురూ విగతజీవులుగా మారడంతో ఆ ప్రాంతంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

**ఘర్షణకు దారితీసిన నేపథ్యం**

మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ జిల్లా, దేవలాయ్ ప్రాంతానికి చెందిన కునాల్ (19) అనే యువకుడు ఇటీవల ఐఫోన్ కొనుగోలు చేశాడు. అయితే ఆ ఫోన్‌కు సంబంధించి నెలవారీ ఈఎంఐ చెల్లించే విషయమై శుక్రవారం ఉదయం కునాల్‌కూ, అతని తల్లిదండ్రులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ గొడవతో మనస్తాపానికి గురైన ఆ యువకుడు తీవ్ర ఆవేశంతో ఇంటికి సమీపంలో ఉన్న ఖవ్డా డోంగర్ కొండ పైభాగానికి చేరుకున్నాడు. అక్కడికి వెళ్లి ఆత్మహత్య చేసుకుంటానని కొండ అంచున నిలబడి బెదిరింపులకు దిగాడు.

**మూడు గంటల పాటు టెన్షన్.. భద్రతా ఏర్పాట్లు విఫలం**

కొండ అంచున యువకుడు నిలబడటాన్ని గమనించిన తల్లిదండ్రు లు, స్థానికులు వెంటనే అక్కడికి పరుగులు తీశారు. సమాచారం అందు కున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు. యువకుడిని కిందకు దిగిరావాలని నచ్చజెప్పేందుకు దాదాపు మూడు గంటల పాటు శ్రమించారు. అగ్నిమాపక సిబ్బంది కింద సేఫ్టీ నెట్‌ను కూడా సిద్ధం చేశారు. కానీ, యువకుడు మాత్రం మొండికేసి ప్రమాదకరమైన అంచుపైనే తిరుగుతూ అందరినీ భయాందోళనకు గురిచేశాడు.

**క్షణాల వ్యవధిలో కళ్లముందే ముగిసిన జీవితాలు**

పరిస్థితి చేయి దాటిపోతుండటంతో తండ్రి మురళీధర్ (48) కొండ పైకి ఎక్కి కొడుకును శాంతింపజేసే ప్రయత్నం చేశారు. మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో కునాల్ కాలుజారి క్వారీలోకి జారిపోతుండగా.. తండ్రి మురళీధర్ అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఆ కంగారులో తండ్రి కూడా బ్యాలెన్స్ కోల్పోయి కొడుకుతో పాటు లోయలో పడిపోయారు. కళ్లముందే భర్త, కొడుకు ఇద్దరూ లోయలో పడిపోవడం చూసి తీవ్ర భయాందోళనకు, మనోవేదనకు గురైన తల్లి సంగీత.. క్షణం కూడా ఆలోచించకుండా వారి వెంటే ఆ క్వారీలోకి దూకేసిం ది.పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, వందలాది మంది స్థానికులు చూస్తుండగానే క్షణాల వ్యవధిలో జరిగిన ఈ పరిణామం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. లోతైన క్వారీలో పడిపోవడంతో ముగ్గురూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఒకే కుటుంబంలో తండ్రి, తల్లి, కొడుకు ఒకేసారి దుర్మరణం చెందడంతో ఆ ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది.

# కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2 కుటుంబాలకు బియ్యం,నిత్యవసర సరుకులు పంపిణీ

చీరాల ( బాపట్ల ) ఆగష్టు 22 ( ప్రజా వీక్షణం )



కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 2 కుటుంబాలకు బియ్యం మరియు నెలకి సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు.బాపట్ల జిల్లా వేటపాలెం మండలం కొత్తపేట పంచాయతీలో నివాసం ఉంటున్న పద్మావతి భర్తకి క్యాన్సర్ కారణంగా ఆర్థికంగా ఇబ్బందిగా ఉందని కృతి ఫౌండేషన్ ను సహాయం అడగగా వారికి ఒక నెలకి సరిపడా బియ్యం మరియు నిత్యవసర సరుకులను ఫౌండేషన్ చైర్మన్ ఆకురాతి వెంకట అశ్విని శనివారం అందజేశారు.అదే విధంగా బాపట్ల జిల్లా వేటపాలెం మండలం కొత్తపేట పంచాయతీలో నివాసం ఉంటున్న ఆరబ్ కి ఆర్థికంగా ఇబ్బందిగా ఉందని కృతి ఫౌండేషన్ ను సహాయం అడగగా వారికి కూడా ఒక నెలకి సరిపడా బియ్యం మరియు నిత్యవసర సరుకులును అందజేశారు.ఈ కార్యక్రమంలో కరేడు కో - ఆర్డినేటర్ బొమ్మిరెడ్డి యశ్వంత్,చీరాల వాలంటీర్లు అజయ్, అయ్యప్ప,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ప్యాడిసన్ పేటలో స్వర్ణాంధ్ర

## - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

బాపట్ల : ఆగష్టు 22 ( ప్రజా వీక్షణం )

బాపట్ల 10వ వార్డు ప్యాడిసన్‌పేటలో శనివారం కమిషనర్ ఎం.హాసిని ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ర్యాలీ చేపట్టి ప్రధాన రహదారులు, డ్రైనేజీలను శుభ్రపరిచారు. అనంతరం సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. తడి,పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ చేవూరి కరుణ,మునిసిపల్,సచివాలయ సిబ్బంది,మెప్మా ఆర్‌పీలు,పారిశుధ్య సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

## కాలనీల్లో సమస్యలు పరిష్కరించి అభివృద్ధి పనులు చేపట్టాలి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 22, (ప్రజా వీక్షణం)

ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, ప్రాథమిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లా పూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ బౌరంపేట డివిజన్‌లోని సింహపురి కాలనీ డి-బ్లాక్, లహరి గ్రీన్ పార్క్ కాలనీల్లో ఆయన పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .సింహపురి కాలనీ డి-బ్లాక్‌లో పర్యటించిన ఎమ్మెల్సీకి కాలనీ వాసులు తమ సమస్యలను వివరించారు. రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ సౌకర్యం, పార్కు అభివృద్ధితో పాటు పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని శంభీపూర్ రాజు తెలిపారు. కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరంలహరి గ్రీన్ పార్క్ కాలనీలో మొక్కను నాటి, కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు, పార్కు అభివృద్ధి, మంచినీటి సరఫరా తదితర మౌలిక సదుపాయాల సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. స్థానికులు తెలిపిన సమస్యలను పరిశీలించిన ఆయన, ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని, స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బౌరంపేట ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళీయాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు ఎస్వీ సురేందర్‌రెడ్డి, ధర్మారెడ్డి, పోలీస్ గోవింద్‌రెడ్డి, సంజీవ్, బైండ్ల గోపాల్, కిరణ్, సాంబశివారెడ్డి, ఏఈ సురేందర్ నాయక్, సింహపురి కాలనీ డి-బ్లాక్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, లహరి గ్రీన్ పార్క్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు విష్ణు, నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల హెచ్ పీ గ్యాస్ వినియోగదారులకు శుభవార్త

## ఇకపై 25 రోజులకే గ్యాస్ సిలిండర్ బుకింగ్

బాపట్ల : ఆగష్టు 22 ( ప్రజా వీక్షణం )



బాపట్ల పట్టణంలోని హెచ్ పీ గ్యాస్ వినియోగదారులకు శుభవార్త. ఇప్పటివరకు సాంకేతిక కారణాల వల్ల గ్యాస్ సిలిండర్‌ను తిరిగి బుక్ చేసుకోవడానికి 45 రోజుల సమయం పడేది. దీంతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను బాపట్ల జిల్లా సివిల్ సప్లైస్ అధికారి శ్రీ ఏ. జగన్మోహన్ రావు గారు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత గ్యాస్ కంపెనీ అధికారులతో పలుమార్లు సంప్రదింపులు జరిపి,లేఖలు పంపి సమస్య పరిష్కారానికి కృషి చేశారు.దీంతో 45 రోజులుగా ఉన్న సమస్య పరిష్కారమై, ఇకపై హెచ్ పీ గ్యాస్ వినియోగదారులు కేవలం 25 రోజులకే తమ గ్యాస్ సిలిండర్‌ను తిరిగి బుక్ చేసుకునే అవకాశం లభించింది.ఈ నిర్ణయంతో బాపట్ల పట్టణంలోని హెచ్ పీ గ్యాస్ వినియోగదారులకు ఎంతో ఊరట కలగనుంది. వినియోగదారుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సమస్య పరిష్కారానికి కృషి చేసిన అధికారులకు వినియోగదారులు అభినందనలు తెలిపారు.

# బస్సు ఎక్కుతుండగా ఘోర ప్రమాదం..

## డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమంటున్న స్థానికులు!

పరిటాల, ఆగస్టు 22 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో బస్సు ఎక్కుతుండగా తీవ్ర ప్రమాదం చోటుచేసుకుంది. పరిటాలకు చెందిన షేక్ సమీర, ఆమె తండ్రి కరీముల్లాతో కలిసి విజయవాడ వెళ్లేందుకు పరిటాల సెంటర్‌లో బస్సు ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా ఈ ఘటన జరిగింది. బస్సు ఎక్కుతున్న సమయంలో డ్రైవర్ బస్సును సరిగ్గా ఆపకుండానే ముందుకు కదిలించడం వల్ల సమీర ప్రమాదానికి గురైనట్లు స్థానికులు తెలిపారు. బస్సు ముందుకు వెళ్లిన వెంటనే స్థానికులు భయంతో అరుపులు, కేకలు వేయడంతో డ్రైవర్ అప్పుడు బస్సును నిలిపివేశాడు.డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తీవ్రంగా ఆరోపించారు. తీవ్రంగా గాయపడిన సమీరను స్థానికుల సహాయంతో వెంటనే అంబులెన్స్‌లో నందిగామ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆమెకు పరీక్షలు నిర్వహించి, సిటీ స్కాన్ చేసిన అనంతరం కడుపు భాగంలో అంతర్గతంగా తీవ్ర గాయం అయినట్లు గుర్తించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. మరోవైపు, ఆసుపత్రి వద్దకు చేరుకున్న బస్సు డ్రైవర్, కండక్టర్ వైద్యులతో వైద్యం నిమిత్తం




సంప్రదించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు



పోలీసుల దర్యాప్తులో వెలువడాల్సి ఉంది.

# బాబు ఇదేమి డ్రైనేజీ..

దేవరకద్ర ఆగస్టు 22 ప్రజా వి క్షణం



మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్బిఐ బ్యాంకు పక్కన ఉన్న బ్రిడ్జి వద్దఇదేమి డ్రైనేజీ బాబు అంటూ ప్రజలు అంటున్నారు. ఆ డ్రైనేజీలో నీరు పోవడం వల్ల దుర్వాసన వస్తున్నది అని దానివలన ఈగలు దోమలు ఎక్కువ అయ్యాయని ప్రజలు అంటున్నారు. అక్కడ నాలా మూసివేసినా కూడా ఈ విషయాన్ని కమిషనర్ కు ఎన్నోసార్లు చెప్పినా కూడా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజలు అంటున్నారు. ఇటీవల జరిగిన ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేసిన కూడా ఇరిగేషన్ అధికారులు కానీ మున్సిపల్ అధికారులు కానీ ఏమాత్రం స్పందించడం లేదని ప్రజలు ఆరోపణాలు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కారం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమీక్ష





## ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు రక్షణే పునాది:....ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

కొత్తగూడెం ఆగష్టు 22(ప్రజా వీక్షణం)

కొత్తగూడెం క్యాంపు కార్యాలయంలో శనివారం నాడు జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మరియు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లు, బాధ్యులు మరియు సమన్వయకర్తలతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించబడింది .ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో గత నెల రోజులుగా ప్రతి బూత్‌లో క్రియాశీలకంగా వ్యవహరించిన ఏజెంట్ల సేవలను అభినందించారు. మొదటి విడత అనంతరం రెండో విడతలో పూర్తి చేయాల్సిన దరఖాస్తులు, పాటించాల్సిన నిబంధనలపై బూత్ స్థాయి ఏజెంట్లు, సమన్వయకర్తలు మరియు పర్యవేక్షకులు అత్యంత బాధ్యతాయుతంగా, అవగాహనతో పనిచేయాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలోని అర్హులైన నిజమైన ఓటర్ల హక్కులను రక్షించడానికి ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలని, పార్టీకి అనుకూలమైన ఓటర్లను గుర్తించి వారి ఓట్లను కాపాడాల్సిన పూర్తి బాధ్యత బూత్ స్థాయి ఏజెంట్లపైనే ఉందని దిశానిర్దేశం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా తీసుకుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సమన్వయంతో బలోపేతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అర్హులైన పేద లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా చూస్తూ వారిని పార్టీతో మమేకం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ వీరభద్రం, బూత్ స్థాయి ఏజెంట్ల బాధ్యులు, మండల అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జానకి రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురామ్ నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, ఆగస్టు 22 (ప్రజా వీక్షణం)

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షురాలు, చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జగ్గవరపు జానకి రెడ్డి ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురామ్ నాయుడు అన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన జానకి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించేందుకు శనివారం చింతలపూడి మండలం ఎర్రంపల్లిలోని ఆమె స్వగృహానికి రఘురామ్ నాయుడు వెళ్లారు. జానకి రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జానకి రెడ్డి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని రఘురామ్ నాయుడు అన్నారు. ఏలూరు జిల్లాలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జానకి రెడ్డి మృతి పార్టీకి, ఆమె కుటుంబ సభ్యులకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన







భద్రాచలం ఆగస్టు 22(ప్రజా వీక్షణం)

భద్రాచలం నియోజకవర్గంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న నిర్మాణ పనుల తీరును అడిగి తెలుసుకుంటూ, అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, ఎక్కడా రాజీ పడకుండా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను గట్టిగా ఆదేశించారు. ముఖ్యంగా, భద్రాచలానికి నిత్యం వేలాది మంది భక్తులు విచ్చేస్తుంటారని, వారి దర్శనానికి లేదా సౌకర్యాలకు ఎలాంటి ఆటంకాలు, అసౌకర్యాలు కలగకుండా పనులను సమయానుకూలంగా పూర్తి చేసేలా ప్రతి అడుగును దగ్గరుండి పర్యవేక్షించవలసిందిగా అధికారులకు సూచించారు.ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, భక్తులకు భవిష్యత్తులో మరింత మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు స్పష్టం చేశారు. పనులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి కావాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ లీడర్లు మరియు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డెడ్‌లిఫ్ట్ జాతీయ ట్రయల్స్‌కు ఎమ్మెల్యే వివేకానంద్‌కు ఆహ్వానం

## క్రీడాకారులకు ప్రతిభ చాటుకునేందుకు మంచి అవకాశం: ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

కుత్బుల్లాపూర్, ఆగస్టు 22, (ప్రజా వీక్షణం):

డబ్ల్యూపీసీ తెలంగాణ డెడ్‌లిఫ్ట్ నేషనల్ ట్రయల్స్--2026 క్రీడా పోటీలకు బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌ను నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ నెల 23న కొంపల్లిలోని టార్క్ అండ్ టోన్ ఫిట్‌నెస్ స్టూడియోలో నిర్వహించనున్న ఈ పోటీలకు హాజరుకావాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ డబ్ల్యూపీసీ డెడ్‌లిఫ్ట్ పోటీల ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి, తెలంగాణ తరపున జాతీయస్థాయిలో నిర్వహించే ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. ఇలాంటి పోటీలు క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు జాతీయస్థాయిలో తమ సత్తా చాటుకునేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. డెడ్‌లిఫ్ట్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.క్రీడారంగంలో యువత మరింతగా రాణించేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని ఎమ్మెల్యే అన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యే క్రీడాకారులు తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టార్క్ అండ్ టోన్ ఫిట్‌నెస్ ప్రతినిధులు ఉదయ్ కిరణ్, వర్ష, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలపై సింగరేణి ఫోకస్

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 22(ప్రజా వీక్షణం):

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలపై సింగరేణి యాజమాన్యం దృష్టి సారించింది. పరిశ్రమలకు కావాల్సిన బొగ్గును సరఫరా చేయాలంటే అందుకు తగ్గట్టుగా బొగ్గు ఉత్పత్తి జరగాల్సి ఉంటుంది. అందుకుగాను అధికారులు ఉత్పత్తి లక్ష్యాలపై దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు. ఇటీవల సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని వీకే కోల్ మైన్ ను సందర్శించి గని కార్యకలాపాలను సమగ్రంగా సమీక్షించిన విషయం తెలిసిందే.గనిలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి డిస్పాచ్ లక్ష్యాలను సాధించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టారు. ఓబిఆర్ పనితీరును మెరుగుపరచడం ద్వారా భవిష్యత్ ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించడంతో పాటు భద్రతకు యాజమాన్యం పెద్దపీట వేస్తుంది. మార్కెట్లో నిలబడాలంటే సింగరేణి ఓపెన్ కాస్ట్ బుగర్భాగంలో ద్వారా క్వాలిటీ బొగ్గు తీయాల్సి ఉంటుంది. కొత్తగూడెం ఏరియా ఇల్లందు మణుగూరు సత్తుపల్లి కోయగూడెం బొగ్గు పరిశ్రమల నుండి అనుకున్న బొగ్గు ఉత్పత్తి టార్గెట్ ను రీచ్ అయ్యేందుకు యాజమాన్యం ముమ్మర చర్యలు చేపట్టింది.వర్షాలతో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం..ప్రతి ఏడాది వర్షాకాలంలో కొంత బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడుతుంటుంది. ఓపెన్ కాస్ట్ లో వర్షపు నీరు చేరి ఉండటం వల్ల ఉత్పత్తి జరిగేందుకు కొంత ఇబ్బందిగా మారుతుంది. అయినప్పటికీ యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను తగ్గకుండా ఉండేందుకు పలు రకాల చర్యలు తీసుకుంటుంది. ఏది ఏమైనప్పటికీ అనుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు యాజమాన్యం పట్టుదలతో ఉంది.



# జంగారెడ్డిగూడెం లో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనవిజయం!






జంగారెడ్డిగూడెం ఆగష్టు 22(ప్రజా వీక్షణం)

పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు చిరంజీవి యువత మరియు మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కరాటం రాంబాబు, చిరంజీవి యువత అధ్యక్షులు మద్దాల ప్రసాద్, జడ్పిటిసి సభ్యులు పోల్నాటి బాబ్జి, పెనుమర్తి రామకుమార్ మరియు గురుజు ఉమామహేశ్వరి విచ్చేశారు.ఈ సందర్భంగా చిరంజీవి యువత అధ్యక్షులు ఉక్కుర్తి సీతారాం, ధాకారపు కృష్ణ, చిన్ని రామ సత్యనారాయణ, రాజాన పండు, పాలపర్తి శ్రీనివాస్, ఆకుల రాకేష్, అచ్యుత శ్రీనివాస్, వలవల తాతాజీ, రంగనాథ మరియు ఇతర పెద్దలు మాట్లాడుతూ అన్నయ్య చిరంజీవి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిరంజీవి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో బుద్దాల నాగు, గోల్ల బుజ్జి, మండవల్లి రాంబాబు, దొండపాటి పుల్లారావు, నీలి వెంకట్, షేక్ పీరు, ఆది విష్ణు, వసంతాటి మంగరాజు, బోయిన ఎంకన్న, అయినాల ముత్యాలరావు, కొండవీటి చిట్టిబాబు, కాసగాని రామారావు, కొత్తపెల్లి సురేష్, దివార్ సింగ్, పీతల కృష్ణ, జిల్లా కో కన్వీనర్ దొండపాటి పండు, కొల్లి రామ్ సూరి, పట్టణ కన్వీనర్ సుబ్రహ్మణ్యం, భోగాదులు సురేష్, ప్రవీణ్, ఓంకార్, యాతం సుధీర్, వైడి ప్రసాద్, ప్రగడ సత్తిబాబు, కన్నూరి సందీప్, పోల్నాటి రాజు, గోపిశెట్టి పవన్, కర్రీ సాయి, అంజి, నయీమ్, నాగు, భాను, నీలి లింగా, పెదమల్ల బాలు, మద్దిపాటి శ్రీను, చింతల శ్రీను, ఉదర బాబీ, శివ, తేజ మరియు మెగా యూత్ ఫోర్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందాలి: అడ్వకేట్ కురగంటి రాంబాబు

### ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను గౌరవించే సంప్రదాయం చిన్ననాటి నుండే అలవడాలి

### ప్రస్తుత విద్యా విధానంలో సమూల మార్పులు అవసరం

**నందిగామ (ప్రజా వీక్షణం) ఆగస్టు 22:**



ఎన్టీఆర్ జిల్లా నందిగామలో విద్యావ్యవస్థపై మరియు విద్యార్థుల్లో వస్తున్న ప్రవర్తనా మార్పులపై బార్ అసోసియేషన్ ప్రముఖ న్యాయవాది కురగంటి రాంబాబు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాకుండా విలువలతో కూడిన బోధన అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలోని నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ కల్లు రూపారెడ్డి (48) హత్య ఉదంతాన్ని ఆయన ప్రత్యేకం గా ప్రస్తావించారు. అదే పాఠశాలలో చదువుతున్న ఇద్దరు పదో తరగతి విద్యార్థులు ఉపాధ్యా యురాలిని హత్య చేయడం అత్యంత దారుణమ ని, సమాజం సిగ్గుపడాల్సిన విషయమని పేర్కొన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుండే విలువలతో కూడిన బోధన చేయడం మూలంగా గురువుల పట్ల, తల్లిదండ్రుల పట్ల, పెద్దల పట్ల గౌరవ మర్యాదలతో ఎలా ఉండాలో తెలుస్తుందని, సమాజంలో ఎలా నడుచుకోవాలో అర్థమవుతుందని ఆయన తెలిపారు.అలాగే విద్యార్థుల్లో చిన్నతనం నుంచే దేశభక్తి, సమాజ సేవా దృక్పథాన్ని పెంపొందించే విధంగా విద్యా బోధన అందించాలని రాంబాబు సూచించారు. విద్యార్థులపై ఎలాంటి మానసిక ఒత్తిడి కలిగించకుండా పరీక్షా విధానాన్ని నిర్వహించాలని, వారి మానసిక వికాసాన్ని పెంపొందించే విధంగా విద్యా విధానం ఉండాలని కోరారు. ప్రస్తుత విద్యా విధానంలో సమూలమైన మార్పులు చేయడం మూలంగానే ఇవన్నీ సాధ్యమవుతాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

## న్యూకాలనీ ప్రజలకు తాగునీటి భరోసా.. ఇంటింటికీ మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు....

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: ఆగస్టు 22 (ప్రజా వీ క్షణం న్యూస్)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం వంజిరి: గ్రామపంచాయతీ పరిధిలోని న్యూకాలనీ ప్రజల తాగునీటి సమస్యకు పరిష్కారం చూపుతూ మిషన్ భగీరథ ద్వారా నూతన పైప్‌లైన్ పనులు చేపట్టారు. పనులు పూర్తి చేసి కాలనీలోని ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్లు అందించి నీటి సరఫరాను ప్రారంభించారు.దీంతో న్యూకాలనీ ప్రజలకు ఇంటి వద్దకే తాగునీరు అందుబాటులోకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు గ్రామ సర్పంచ్ గౌత్రే లక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌత్రే లక్ష్మి, గోపాల్ ఉపసర్పంచ్ భారత్, డీఈ రాజేష్, గ్రామ కార్యదర్శి శ్వేతారాణి, వార్డు సభ్యులు లక్ష్మి, పద్మ, గ్రామస్తులు గోపాల్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



## అశ్వారావుపేటలో అట్టహాసంగా 'ప్రతి రోజు ప్రజాపాలన'

### -- ప్రజల ముంగిట్లోకి సంక్షేమ పాలన!

**అశ్వారావుపేట, ఆగస్టు 22 (ప్రజా వీక్షణం):**

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి ప్రతి చిన్న సమస్యను సైతం స్వయంగా తెలుసుకుని పరిష్కరించడమే ధ్యేయంగా గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేపట్టిన 'ప్రతి రోజు ప్రజాపాలన' కార్యక్రమం నియోజకవర్గంలో నూతన రాజకీయ ఒరవడికి శ్రీకారం చుట్టింది. ప్రజాస్వామ్యంలో పాలన అనేది ప్రజల గడపలకే చేరాలనే బృహత్తర సంకల్పంతో కొనసాగుతున్న ఈ ప్రజాదర్బార్‌కు రోజురోజుకూ ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోంది.అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలోని వివిధ గ్రామాలు, మారుమూల తండాల నుంచి వచ్చిన ప్రజలు, రైతులు, మహిళలు తమ వ్యక్తిగత మరియు సామూహిక సమస్యలతో కూడిన వినతిపత్రాలను నేరుగా ఎమ్మెల్యేకు అందజేస్తున్నారు. ప్రతి ఒక్కరి అర్జీని ఓపికగా పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణ, తక్షణమే పరిష్కారానికి నోచుకోవాల్సిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు (రెవెన్యూ, పంచాయతీ రాజ్, గృహనిర్మాణం, వైద్యం తదితర) క్యాంపు కార్యాలయం నుంచే నేరుగా ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేస్తున్నారు.దరఖాస్తులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా, నేరుగా ప్రజాప్రతినిధే అధికారులను ఫోన్ లో అప్రమత్తం చేస్తుండటంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా చూస్తామని, నియోజకవర్గ అభివృద్ధిలో ఎవరికీ అన్యాయం జరగకుండా ప్రతి ఒక్కరికీ భరోసా కల్పిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసానిచ్చారు.ఎమ్మెల్యేనే తమ ప్రాంత సమస్యలను ఓపికగా వింటూ పరిష్కరిస్తుండటం పట్ల స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు విశేషంగా కొనియాడుతున్నాయి. నాయకులు ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజల కష్టాలను తీరుస్తున్న తీరు అశ్వారావుపేట నియోజకవర్గంలో రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ఈ 'ప్రతి రోజు ప్రజాపాలన' కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో ప్రజా సంక్షేమం మరింత వేగంగా ముందుకు సాగుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.



## సంగమేశ్వర్ రెడ్డి పై సస్పెన్షన్ ఎత్తివేయాలి : ఎస్ టీ యు

**బాపట్ల : ఆగస్టు 22 ( ప్రజా వీక్షణం )**

రాష్ట్రోపాధ్యాయ సంఘం కడప జిల్లా అధ్యక్షులు మరియు కడప జిల్లా ఫ్యాప్టో చైర్మన్ నర్రెడ్డి సంగమేశ్వర్ రెడ్డి పై ఎలాంటి ప్రాథమిక విచారణ లేకుండా ఏకపక్షంగా సస్పెండ్ చేయటం అన్యాయమని, వెంటనే ఆయనపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని ఎస్టీయు బాపట్ల జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ అన్నారు.ఈరోజు బాపట్లజిల్లా కేంద్రంనందు రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా కార్యాలయంలో యూనియన్ నేతల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ఎంతో మానసిక వేదనకు గురి చేస్తున్న టెట్ పరీక్షపై ఎస్.టి.యు నేత సంగమేశ్వర్ రెడ్డి ప్రాతినిధ్యం చేస్తే ఎలాంటి ప్రాథమిక విచారణ లేకుండా ఒక సంఘ నాయకుడ్ని సస్పెండ్ చేయడం అత్యంత దారుణం అన్నారు.ఈ సమావేశంలో ఎస్టీయు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లుమాట్లాడుతూ..... కూటమి ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లకు ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయటం లేదని అన్నారు. 12వపిఆర్సి,మధ్యంతర భృతి మంజూరు,సిపిఎస్ రద్దు తదితర హామీలు ఇచ్చిన మేనిఫెస్టో ఇప్పుడు ఎక్కడ ఉందని దానిని అమలు చేసేది ఎప్పుడని ప్రశ్నించారు. ఉపాధ్యాయులపై యాప్ ల భారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పదవ తరగతి విద్యార్థుల కోసం మిషన్ మార్చి కార్యక్రమాన్ని జనవరి నుంచి అమలు చేయాలని అన్నారు.ఈ సమావేశం నందు ఎస్.టి.యు బాపట్ల జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు,ఆర్థిక కార్యదర్శి పీవీ నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. అమర్నాథ్,ఉపాధ్యాయ వాణి కన్వీనర్ ఎన్.బి. సుభాని,జిల్లా కార్యదర్శి కె.బుజ్జిబాబు,బాపట్ల మండల అధ్యక్షులు ఏవి నారాయణ, ప్రధాన కార్యదర్శి పి.శివాంజనేయులు,నగరం మండల అధ్యక్షులు తోట శివయ్య,సీనియర్ నాయకులు నర్రా సుబ్బారావు,పమిడి శ్రీనివాసరావు,మరక బాలకృష్ణ, యడం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## కురుమూర్తి దేవస్థానం వద్ద దోపిడీని అరికట్టాలి..

**దేవరకద్ర ఆగస్టు 22 ప్రజా విక్షణం**

నియోజకవర్గ పరిధిలో చిన్నచింతకుంట మండల పరిధిలోని కురుమూర్తి దేవస్థానం వద్ద దోపిడీని అరికట్టాలని కోరుతూ శనివారము మండల బీజేవైఎం నాయకులు ఆలయ ప్రాంగణం వద్ద ఉన్న ఈవో కార్యాలయం ముందు ధర్నా చేశారు.టెండర్లు రద్దు చేయాలి .దోపిడి అరికట్టాలి. బీజేపీ ధర్నా నిర్వహించిన మండల బీజేపీ శాఖ ఈ కార్యక్రమమని ఉద్దేశించి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కూర్వ రమేష్ మాట్లాడుతూ..శ్రీ కురుమూర్తి స్వామి ఆలయం దగ్గర రాబోయే బ్రహ్మోత్సవాల ను దృష్టి లో ఉంచుకుని అక్కడి దేవాలయ కమిటీ ,మరియు ఎండోమెంట్ డిపార్ట్ మెంట్ , ప్రతి ఏటా టెండర్ దారులతో కుమ్మక్కై టెంకాయలు,లడ్డు,పులిహోర,పూజా సామాగ్రి, సర్కస్ కంపెనీ ,కరెంట్,వీటిపై టెండర్ లు పెంచుతూ ,స్వామి వారి భక్తులను దోపిడీకి గురిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం శ్వేత పత్రం విడుదల చేసి ప్రజలకు జవాబు దారిగా ఉండాల్సిన ఈఓ ఒ పాలక మండలి అవేమి పట్టకుండా ఎంత సేపు టెండర్ ద్వారా డబ్బులు ప్రోగు చేసుకునే ఆలోచన తప్ప డెవలప్ మెంట్ ధ్యాసే లేకుండా పోయింది. అక్కడ అభివృద్ధి ఉందంటే కేవలం స్వామి భక్తులే. కాబట్టి ఇప్పటికైనే టెండర్లు రద్దు చేసి టెంకాయ, లడ్డు, పులిహోర , పూజా సామాగ్రి దేవాలయ సిబ్బంది ద్వారా విక్రయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు మెర్వ రాజు భాస్కర్,వెంకటేశ్వర రెడ్డి, శ్రీ కృష్ణా, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జులా రాము, కె.నరేందర్ జీ, చాకలి రాములు,కృష్ణా యాదవ్, దేవ , అశోక్ రెడ్డి, సాంబ శివుడు, రాజు, జె.దాసు, జె.కృష్ణా, జె, వినోద్,మనోహర్, ప్రసాద్ ,నరసింహ ,కృష్ణా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.



## నందిగామ లో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

**నందిగామ, ఆగస్టు 22 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం నందిగామలో డాక్టర్ పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 71వ పుట్టినరోజు వేడుకలు అత్యంత ఘనంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా నందిగామ గాంధీ సెంటర్ నందు అభిమానులు మరియు నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్ధులకు బెడ్స్ ప్యాకేజ్ ఫోర్స్‌ను అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. అంతేకాకుండా, లీగల్ సెల్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో కూడా కేక్ కట్ చేసి, మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా ఈ వేడుకలను చిరస్మరణీయంగా మార్చారు.ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కర్రి రమేష్, సూర సత్యనారాయణ, వడ్డేల్లి సుధాకర్, ఆకుల వెంకట్, పురం శెట్టి నాగేంద్ర, ఎలమందయ్య, కుటుంబరావు, కొమ్మారపు స్వామి, ఆకుల వంశీ, అడ్వకేట్ కాంతారావు, జెట్టి కృష్ణ మరియు లాయర్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు. మెగాస్టార్ జన్మదిన వేడుకల సందర్భంగా చేపట్టిన ఈ సేవా కార్యక్రమాలు స్థానికంగా ఎంతగానో ప్రశంసలు అందుకున్నాయి.




## నందిగామ ఏరియా హాస్పిటల్‌లో ఘనంగా చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు!

**నందిగామ, ఆగస్టు 22 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలోని దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు వినూత్న రీతిలో అత్యంత ఘనంగా నిర్వహించారు. పవన్ ఆర్మీ నాగేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, కేక్ కటింగ్ వంటి సంబరాల కంటే సేవా కార్యక్రమాలకే పెద్దపీట వేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధితులను చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు మరియు అతిథులు కలిసి, వారికి పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేశారు. పుట్టినరోజు వేడుకను ఇలా సేవా కార్యక్రమంతో జరుపుకోవడం పట్ల ఆసుపత్రిలోని రోగులు మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు వెంకటరావు, వ్యవసాయ మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ అమ్మినేని జ్వాల ప్రసాద్‌తో పాటు పలువురు ప్రముఖులు, పవన్ ఆర్మీ సభ్యులు పాల్గొని చైర్మన్ నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# రసాయన కర్మాగారాల్లో భద్రత.. గాలిలో దీపమా...

**(హెచ్. ప్రతాప్)**

ఔషధ, జీవశాస్త్ర పరిశ్రమలకు తెలంగాణ దేశంలోనే ప్రముఖ కేంద్రంగా ఎదిగింది. హైదరాబాద్ చుట్టూ ఏర్పడిన జీవశాస్త్ర పర్యావరణ వ్యవస్థ ప్రపంచ ఔషధ రంగంలో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. రాష్ట్రంలో 2,000కు పైగా జీవశాస్త్ర సంస్థలు, 250కు పైగా అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ ఆమోదిత తయారీ కేంద్రాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. ప్రపంచ టీకాల ఉత్పత్తిలో దాదాపు మూడో వంతు తెలంగాణ నుంచే జరుగుతుందని ప్రభుత్వం పేర్కొంటోంది. 2026--30 జీవశాస్త్ర విధానం ద్వారా వచ్చే నాలుగేళ్లలో 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, ఐదు లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకుంది.ఇంతటి ప్రతిష్ఠాత్మక రంగం విస్తరిస్తున్న వేళ పారిశ్రామిక భద్రతపై వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆగస్టు 21న యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దొతిగూడెంలోని హాజెలో ఫార్మా యూనిట్‌లో రియాక్టర్ పేలుడులో ఇద్దరు కార్మికులు మరణించగా, తొమ్మిది మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో ఇద్దరికి 50 శాతానికి పైగా కాలిన గాయాలైనట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్నది దర్యాప్తు తేల్చాల్సి ఉంది. అందువల్ల బాధ్యతను ముందుగానే నిర్ధారించడం సరికాదు.అయితే ఇది పూర్తిగా ఒంటరి ఘటనగా కూడా విస్మరించలేం. ఈ ఏడాది యాదాద్రి భువనగిరి--నల్గొండ ప్రాంతాల్లోని ఔషధ పరిశ్రమల్లో పలు ప్రమాదాలు నమోదయ్యాయి. ఫిబ్రవరిలో దొతిగూడెంలోని మరో ఔషధ యూనిట్‌లో పేలుడులో ఒక కార్మికుడు మరణించాడు. మేలో వెలిమినేడు ప్రాంతంలోని నోష్ ల్యాబ్‌లో రియాక్టర్ పేలుడులో ఒకరు మృతి చెందగా, ఏడుగురు గాయపడ్డారు. చౌటుప్పల్ ప్రాంతంలోని మరో యూనిట్‌లోనూ రియాక్టర్ పేలుడు నమోదైంది. ఈ ఘటనలు ఒక కీలక ప్రశ్నను ముందుకు తెస్తున్నాయి---పరిశ్రమల విస్తరణ వేగానికి అనుగుణంగా ప్రక్రియ ఆధారిత భద్రతా వ్యవస్థలు కూడా అంతే వేగంగా బలపడుతున్నాయా ఫార్మా పరిశ్రమలో రసాయనాలు, అధిక ఉష్ణోగ్రతలు, పీడనంతో పనిచేసే రియాక్టర్లు వంటి ప్రమాదకర ప్రక్రియలు ఉంటాయి. అందువల్ల సాధారణ తనిఖీలకంటే ప్రక్రియ భద్రతా ఆడిట్లు, రియాక్టర్ సమగ్రత పరీక్షలు, అత్యవసర నిలిపివేత వ్యవస్థలు, ప్రమాదకర రసాయనాల నిర్వహణ, కార్మికుల నిరంతర శిక్షణ అత్యంత కీలకం. ఒక ప్రమాదం జరిగిన తర్వాత కారణాలు వెతకడం కంటే, ప్రమాదం జరగకముందే దాన్ని గుర్తించే వ్యవస్థలు అవసరం.పెట్టుబడులు రావాలి. పరిశ్రమలు పెరగాలి. లక్షలాది ఉద్యోగాలు రావాలి. కానీ అభివృద్ధికి మానవ ప్రాణాలే మూల్యం కాకూడదు. ప్రతి ప్రమాదం తర్వాత పరిహారం ప్రకటించడం కంటే ప్రతి ప్రమాదానికి ముందే నిరోధక వ్యవస్థను నిర్మించడం ప్రభుత్వానికి, పరిశ్రమలకు ప్రధాన బాధ్యత కావాలి.తెలంగాణ ఫార్మా రంగం ప్రపంచానికి మందులు అందించే శక్తిగా ఎదుగుతోంది. అదే సమయంలో కార్మికులకు భద్రతను అందించే ఆదర్శ పారిశ్రామిక రాష్ట్రంగా కూడా ఎదగాలి. ఔషధాలను తయారు చేసే కర్మాగారాల్లో ఒక్క ప్రాణం కూడా నిర్లక్ష్యానికి బలికాకూడదు. పెట్టుబడుల విలువను రూపాయల్లో కొలవొచ్చు; ఒక కార్మికుడి ప్రాణానికి మాత్రం విలువ కట్టలేం

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

23 ఆదివారం ఆగస్టు 2026

9

www.prajaveekshanam.in

# పోలవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత

## - రహదారులు, తాగునీరు, ఉపాధి హామీ పనులపై సామాజిక కార్యకర్తల విజ్ఞప్తి

**టి. నర్సాపురం ఆగస్టు 22(ప్రజా వీక్షణం)**

టి. నరసాపురం మండలంలో తిష్ట వేసిన పలు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆ మండల సామాజిక కార్యకర్తలు శనివారం సాయంత్రం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పీఏ జాన్ కి జీలుగుమిల్లిలోని బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇటీవల పాముకాటుతో మృతి చెందిన బొల్లిగట్టుకు చెందిన గంటా మంగయ్య కుటుంబానికి న్యాయం చేయాలని, రాజగోండ్ గిరిజనులకు ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించాలని కోరారు. అనంతరం మండలంలోని ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కరువు నేపథ్యంలో రైతులకు న్యాయం చేయాలని, రైతు కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బంధంచర్ల టు టి. నరసాపురం రోడ్డు, టి. నరసాపురం టూ మక్కినవారిగూడెం రోడ్డు, గండిగూడెం రోడ్లను బి.టి. రోడ్లుగా అభివృద్ధి చేయడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. అలాగే కొరివి రామన్నపాలెం, ఉడతల మెట్ట మరియు వ్యవసాయ భూముల రోడ్లను గ్రావెల్ రోడ్లుగా అభివృద్ధి చేయాలని, టి. నరసాపురంలో విద్యుత్ అంతరాయాన్ని పూర్తిగా నివారించాలని కోరారు. ఆర్టీసీ బస్టాండ్ మరియు ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో మహిళల ఆత్మాభిమానం కాపాడే విధంగా మరుగుదొడ్లు నిర్మించాలని విన్నవించారు. భూగర్భ జలాల పెంపు, సాగునీరు, మత్స్యకారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని నందమూరి విజయసాగర్‌కు పోలవరం ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు మళ్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు యస్.డి. నాసర్ పాషా, పింగుల మధు, పొదిల రామారావు, నారపాము దుర్గారావు, కొండపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరం ప్రారంభం

**బాపట్ల : ఆగష్టు 22 ( ప్రజా వీక్షణం )**

రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపంలో ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగే ఈ శిబిరంలో బాపట్ల నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కార్యదర్శి ఖాసీం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నీలిమ ప్రియదర్శిని మాట్లాడుతూ... ఆక్యుపంక్చర్‌తో పాటు డైట్ అండ్ న్యూట్రిషన్, సుజోక్ థెరపీ తదితర వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. మెడ,వెన్ను,కీళ్ల నొప్పులు, తలనొప్పి,మైగ్రేన్,సయాటికా, ఆర్థ్రైటిస్,ఫ్రోజన్ షోల్డర్ తదితర సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య సూచనలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఒత్తిడి, నిద్రలేమి, జీర్ణ సంబంధ సమస్యలు, రుతుక్రమ అసౌకర్యాలు తదితర సమస్యలకు వైద్య సలహాలు, చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. శనివారం సుమారు 50 మంది వైద్య సేవలు పొందినట్లు చెప్పారు. ఆదివారం కూడా శిబిరం కొనసాగుతుందని, బాపట్ల నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రోటరీ క్లబ్ సభ్యులు కోరారు. కార్యక్రమంలో కోశాధికారి బాలాజీ,ఈ.హరిబాబు, రమేష్ బాబు,కొత్త ఆంజనేయ ప్రసాదు,ఉపేంద్ర గుప్త,రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# చిరంజీవికి భారతరత్న అవార్డు ఇవ్వాలి





## - వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

## - ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

## - రక్తదాన శిబిరం ఏర్పాటు

## - రైల్వే స్టేషన్ ఆవరణలో పేదలకు అన్నదానం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 22(ప్రజా వీక్షణం):**

సామాజిక సేవలను అందిస్తున్న మెగాస్టార్ చిరంజీవికి భారతరత్న అవార్డును ప్రదానం చేయాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మైటీ మెగాస్టార్ స్టేట్ ఫ్యాన్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో శనివారం రైల్వే స్టేషన్ ఆవరణలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ చిరంజీవి మధ్యతరగతి కుటుంబంలో జన్మించి కృషి దీక్షా దక్షితలు కఠోర పరిశ్రమ వృత్తి పట్ల అంకితభావం అనునిత్యం అహర్నిశలు కష్టపడే మనస్తత్వం అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇటు సినీ రంగంలో రాణిస్తూ అటు సామాజిక సేవలందిస్తున్న చిరంజీవిని గుర్తించి ఆయనకు ప్రభుత్వం వెంటనే భారతరత్న అవార్డును ప్రధానం చేయాలని కోరారు. అదేవిధంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబులు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి సేవలను కొనియాడారు. సభ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమం రూపశిల్పి మెగాస్టార్ చిరంజీవికి వీరాభిమాని సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఏ హీరోకు లేని సేవ తత్పరులైన అభిమానులు చిరంజీవికి మాత్రమే ఉన్నారని మెగాస్టార్ చిరంజీవిలో కష్టించే మనస్తత్వం అందరినీ ప్రేమించే మనస్తత్వం నిరంతర సేవా తత్పరత ఉందన్నారు. తాను చిరంజీవి అభిమానిని కావడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. మెగాస్టార్ చిరంజీవి పొందని అవార్డులు రివార్డులు లేవని తప్పకుండా భారత ప్రభుత్వం భారతరత్న అవార్డును అందించాలని విజ్ఞప్తి చేశారు. తొలుత మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే కేక్ ను కట్ చేసి అతిథులందరూ ఆనందంతో ఒకరికొకరు తినిపించుకొని పంచిపెట్టారు. అనంతరం మెడికేర్ డయాగ్నస్టిక్స్ సెంటర్ అధినేత డాక్టర్ ప్రవీణ్ సారథ్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పేదవారికి ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. తొలుత ప్రముఖ కళాకారులైన స్వర సంగీత విద్వాన్ కలవల రాందాస్, అపర బాలు అల్లి శంకర్, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మధుర గాయని మణి మునీల ఆలపించిన చిరంజీవి చిత్రాల్లోని పాటలు అందరిని ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ అల్లూరి నాగరాజు, కార్పొరేటర్లు కనుకుంట శ్రీను కేకే, బ్యాండ్ దుర్గా, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్, అసోసియేషన్ నాయకులు స్వర సంగీత విద్వాన్ కలవల రాందాస్, అపరబాలు అల్లిశంకర్, సింగరేణి సేవా సమితి నాయకురాలు మునీల, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతోటి పాల్, గుగులోత్ కృష్ణ, విగ్నేష్, సురేందర్, సల్మాన్ ఖాన్ తోతా, డాక్టర్ తమ్మళ్ళ జోసెఫ్ రవి, శనగ లక్ష్మణ్, ఉల్లోజు వెంకటరమణ,ప్రిన్సిపల్ దేవీలాల్, చింతల యాడ్స్ ప్రవీణ్, అంతోటి రాజు, బడికల రమేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మద్దెల ఆదర్శ్, కేదాసి కిరణ్, ఆఫ్రైమ్ చింటూ, అఖిల్, పెనగడప శ్రీను, రాజేశ్వరరావు, సాయి కుమార్ పాల్గొనగా రక్తదాన శిబిరాన్ని సరళ బ్లడ్ బ్యాంక్ నుండి రామకృష్ణ వినయ్ కిరణ్ తదితరులు నిర్వహించారు.

# పంపిణీకి సిద్ధంగా ఉన్న స్మార్ట్ రేషన్ కార్డులు..

**దేవరకద్ర ఆగస్టు 22 ప్రజా విక్షణం**

దేవరకద్ర మండలంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు తహసిల్దార్ మహ్మద్ హర్షద్ తెలిపారు. ఆయన శనివారం ప్రజా విక్షణం విలేకరితో మాట్లాడుతూ దేవరకద్ర మండలంలో 25 రేషన్ షాప్ లకు గాను అందులో13309 రేషన్ కార్డు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. అలాగే నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల కేంద్రంలో కూడా 11 రేషన్ షాపులకు గాను6273 రేషన్ కార్డు మంజూరు అయినట్లు తాహసిల్దార్ సుందరరాజు, తెలిపారు. మంజూరైన రేషన్ కార్డులను త్వరలో ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు.



# విద్యాయాత్రతో మారుతున్న గిరిజన విద్యారంగ రూపురేఖలు:....ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**దమ్మపేట ఆగస్టు 22(ప్రజా వీక్షణం)**

గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్పష్టం చేశారు. శనివారం దమ్మపేట మండల పరిధిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ గండుగులపల్లి పాఠశాలలో నేను సైతం చేయూత కార్యక్రమంలో భాగంగా "విద్యా యాత్ర – మన శాసనసభ్యులు మన బడి" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులతో కలిసి శాసనసభ్యులు ఒక ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, విద్యార్థుల చదువు నైపుణ్యాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంత కీలకమో వివరించడంతో పాటు, ఉపాధ్యాయులు అందిస్తున్న బోధనా పద్ధతులు మరియు వసతులపై సమగ్రంగా చర్చించారు. సమీక్ష అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్వయంగా విద్యార్థులకు అల్పాహారం మరియు భోజనం వడ్డించారు. వారితో కలిసి పంక్తి భోజనం చేస్తూ, పిల్లలతో ఆప్యాయంగా ముచ్చటించారు. వారి భవిష్యత్తు లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుంటూ, మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈద్దప్ప, మాజీ సర్పంచ్‌లు మడకం రాజేష్, కారం సుధీర్, అలాగే పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 22ఏ జాబితాలో చేర్చడంపై బోడుప్పల్ వాసుల ఆందోళన

## 1,500 కుటుంబాల ఇళ్లను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి:

## మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్

**హైదరాబాద్, ఆగస్టు 22, (ప్రజా వీక్షణం):**

బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన వందలాది కుటుంబాల ఇళ్లను అర్బన్ ల్యాండ్ సీలింగ్ పేరుతో 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంపై బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 30 ఏళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా నివసిస్తున్న సుమారు 1,500 కుటుంబాలు ప్రస్తుతం ఆస్తుల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పేర్కొన్నారు. సర్వే నంబర్ 215, 215 పార్ట్‌లలోని భూముల్లో దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకుని ప్రజలు నివసిస్తున్నారని తెలిపారు. ఆయా ఆస్తులను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో అవసర సమయంలో ఇళ్లను విక్రయించేందుకు రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వెళ్లిన వారికి ఆస్తులు ప్రొహిబిషన్ జాబితాలో ఉన్న విషయం తెలిసి తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఇళ్లను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దశాబ్దాలుగా ప్రశాంతంగా జీవిస్తున్న కుటుంబాలకు ఒక్కసారిగా 22ఏ భయం ఏర్పడిందని అన్నారు. ఈ సమస్యపై బాధితులు పెద్ద సంఖ్యలో తమను కలిసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. 22ఏ నిషేధిత జాబితా పేరుతో ప్రజల ఆస్తులపై అనిశ్చితి నెలకొల్పడం సరికాదని, ప్రభుత్వం తక్షణమే సమస్యను పరిశీలించి వాస్తవ పరిస్థితులను వెల్లడించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు అర్హత ఉన్న ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరారు. బోడుప్పల్ కాలనీవాసులు, రాష్ట్రవ్యాప్తంగా 22ఏ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు అధైర్యపడవద్దని, వారి ఆస్తుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ తరఫున పోరాడుతామని ఆయన తెలిపారు. ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించకపోతే బాధితుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజల ఆస్తులకు సంబంధించిన 22ఏ అంశంపై స్పష్టత ఇవ్వాలని, బాధితులతో చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఆపదలో అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 22 (ప్రజా వీక్షణం)**

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బోడపాడు గ్రామానికి చెందిన వాకలపూడి వెంకన్నబాబు ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.1.53 లక్షల విలువైన ఎల్ఓసీ చెక్కును శనివారం ఆయన లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. వెంకన్న బాబు అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకోవాల్సిన పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ముందస్తు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు. పేద కుటుంబాల్లో అనారోగ్య సమస్యలు ఆర్థిక భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. వెంకన్నబాబు ఆరోగ్య పరిస్థితి, కుటుంబ ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకుని ఆపరేషన్ కోసం ఎల్ఓసీ మంజూరు చేయించామని చెప్పారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి కుల, మత, పార్టీలకు అతీతంగా తన వంతు సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే చెప్పారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పేదల ఆరోగ్య అవసరాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే వివరించారు. ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి, ఆపరేషన్‌కు అవసరమైన ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు వెంకన్నబాబు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# అశ్వారావుపేటలో అట్టహాసంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు!

## కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసిన మున్నూరు కాపు సంఘం మరియు చిరంజీవి సేవా సమితి.

**అశ్వారావుపేట ఆగస్టు 22(ప్రజా వీక్షణం):**

టాలీవుడ్ అగ్రశ్రేణి కథానాయకుడు, కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్న ప్రజానాయకుడు, మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు అశ్వారావుపేటలో అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. స్థానిక రింగ్ రోడ్డు సెంటర్‌లోని వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మెగాస్టార్ పుట్టినరోజును పురస్కరించుకుని అభిమానులు, సంఘ సభ్యులు పెద్ద ఎత్తున రింగ్ రోడ్డు సెంటర్‌కు తరలివచ్చారు. వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై మెగాస్టార్ ఫోటో ఉంచి, కేక్ కట్ చేశారు. "హ్యాపీ బర్త్ డే మెగాస్టార్" అంటూ నినాదాలు చేస్తూ అభిమానులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం అక్కడ గుమిగూడిన ప్రజలకు, ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వక్తలు మాట్లాడుతూ.. తెరపైనే కాకుండా నిజజీవితంలోనూ చిరంజీవి గారు రియల్ హీరో అని ప్రశంసించారు. చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆయన చేస్తున్న రక్తదాన, నేత్రదాన ఉద్యమాలు ఎంతో మంది ప్రాణాలను నిలబెట్టాయని కొనియాడారు. ఆపదలో ఉన్న పేదలకు ఆయన అందిస్తున్న వైద్య సేవలు, సామాజిక సేవలు ఎందరికో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి సేవా సమితి డివిజన్ అధ్యక్షులు కురిసెట్టి నాగబాబు నాయుడు, మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉపాధ్యాయుల సూర్యప్రకాష్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు చిన్నంశెట్టి సత్యనారాయణ, మాధురి మధు, తాడేపల్లి రవి, ఎర్ర అప్పారావు, వాసా ఏసుబాబు, పసుపులేటి ఫణీంద్ర, కట్ట సుబ్బారావు, దామర అయ్యప్ప తదితర ప్రముఖులు, మున్నూరు కాపు సంఘం సభ్యులు, మెగాస్టార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.





# రూ.4.32 కోట్లతో గాజులరామారంలో రోడ్డు పనులకు శ్రీకారం

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట -- ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**కుత్బుల్లాపూర్ , ఆగస్టు 22, (ప్రజా వీక్షణం):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్నామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ తెలిపారు. గాజులరామారం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీల్లో మొత్తం రూ.4.32 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ, సీసీ రోడ్డు పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత 12 ఏళ్లుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని కాలనీలు, బస్తీల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, రానున్న రోజుల్లో గాజులరామారం డివిజన్‌తో పాటు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. గాజులరామారం డివిజన్‌లో చేపట్టనున్న పనుల్లో ఉషోదయ కాలనీ ఫేజ్-2లో రూ.1.66 కోట్లతో బీటీ రోడ్డు, ప్రాగా టూల్స్‌లో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు, సాయిగ్రామంలో రూ.22 లక్షలతో సీసీ రోడ్డు, కట్టమైసమ్మ బస్తీలో రూ.34 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపట్టనున్నారు. అలాగే బతుకమ్మ బండలో రూ.80 లక్షలు, శివపురం కాలనీలో రూ.30 లక్షలు, యండమూరి లేఅవుట్‌లో రూ.60 లక్షలతో సీసీ రోడ్డు పనులు నిర్వహించనున్నారు. ఈ పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు రహదారి సమస్యలు పరిష్కారం కానున్నాయి. కాలనీలు, బస్తీల్లో మౌలిక వసతులు మెరుగుపడటంతో స్థానికులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, పాక్స్ డైరెక్టర్ పరుశ



శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, నవాబ్ భాయ్, అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పీరారెడ్డి, కుమారస్వామి, కోటేశ్వరరావు, రవీంద్ర, రామ్‌రెడ్డి, టి. ప్రతాపరెడ్డి, గాంధీ, వీరభద్రం, సోమిరెడ్డి, వినోద్‌కుమార్, చంద్రశేఖర్, వీరభద్రరావు, శ్రీనివాసరావు, రాజన్న, మధు, కాజా, తిమ్మయ్య, డి. లక్ష్మి, అంబదాస్, జితేంద్ర, మల్లారెడ్డి, శ్రీకాంత్, చెట్ల వెంకటేష్, మంజుల, లక్ష్మణ్ నాయక్, సిద్ధయ్య స్వామి, చందన, బాలరాజ్, బండారి శ్రీధర్ ముదిరాజ్, బుర్ర ముఖేష్, భాస్కర్, సుమన్‌రెడ్డి, శివానంద్, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, రాజేంద్ర తదితర నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా పెట్టాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల వ్యవహార శైలిపై అధికారులు నిరంతరం నిఘా పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ఆదేశించా రు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అధ్యక్షతన నెల వారీ నేర సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీపీలు, ఏసీపీలు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో ప్రతి పోలీస్ అధికారి నిరంతరం అప్రమత్తంగా పనిచేయాల ని సూచించారు. ప్రతి పోలీ స్ స్టేషన్ పరిధిలోని అధికా రులు, సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు కొనసాగి స్తూ, వారి సమస్యలపై తక్షణమే స్పందించాలని అన్నారు. ప్రజల్లో పోలీసు ల పట్ల స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించ డం ద్వారా శాంతిభద్రతల కు సంబంధించిన సమస్య లను సులభంగా పరిష్క రించవచ్చని తెలిపారు. నేరం జరిగిన తర్వాత దర్యాప్తు చేయడం కంటే నేరం జరగకుండా ముంద స్తు చర్యలు తీసుకోవడమే అత్యంత కీలకమని కమిష నర్ స్పష్టం చేశారు. గతం లో నేరాలకు పాల్పడి ప్రస్తు తం సమాజంలో జీవిస్తున్న పాత నేరస్తుల కదలికలపై కూడా నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

### డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా

మత్తు పదార్థాల వినియో గం కారణంగా ఎంతోమంది యువత భవిష్యత్తు దెబ్బ తింటోందని ఎన్. శ్వేత ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వినియోగదారులను గుర్తించడం ద్వారా విక్రయ దారులపై కూడా నిఘాపెట్టి కఠిన చర్యలు తీసుకోవాల



ని సూచించారు. ప్రతి పోలీ స్ స్టేషన్‌లో క్రైమ్ సిబ్బంది ని నియమించి, వారిద్వారా డ్రగ్స్ వినియోగదారులు, విక్రయదారుల సమాచారా న్ని సేకరించాలని ఆదేశిం చారు. అదేవిధంగా సైబర్ నేరాల బారిన ప్రజలు పడ కుండా విస్తృతంగా అవగా హన కార్యక్రమాలు నిర్వ హించాలని పోలీస్ అధి కారులకు సూచించారు. అనంతరం పెండింగ్ కేసు ల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు పురోగతి, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బం ది పనితీరుపై కమిషనర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారా నికి ప్రత్యేక దృష్టి సారించా లని ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, దారా కవిత, రాజమహేంద్ర నాయక్, కిషన్ సింగ్, అద నపు డీసీపీలు సురేష్ కుమార్, బాలస్వామితో పాటు ఏసీపీలు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కమిటీ ఎన్నికకు సర్వసభ్య సమావేశం..పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి: డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క...

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రెబ్బెన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ ఎన్నిక కోసం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కిషన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ ఎన్నికకు సంబంధించి నాయకులు, కార్యకర్తల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మండల కమిటీని పార్టీ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసి, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆత్రం సుగుణక్క సూచించారు. సంఘటన్ శ్రీజన్ అభియాన్ ద్వారా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడంతో పాటు, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె ప్రకాష్ రావు, జిల్లా అధికార ప్రతినిధి దుర్గం రవీందర్, జిల్లా కార్యదర్శి చిరంజీవి గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చేన్న సోమశేఖర్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఏలగల సాయికుమార్, సీనియర్ నాయకులు బలరాం నాయక్,గోపాల్ నాయక్, ఈశ్వర్ నాయక్, ప్రభాకర్, సాంబ గౌడ్, దత్తేశ్వర్,ఇగురపు రవి, కుందరపు నాగేష్,ఇమ్ము, దుర్గం రాజేష్, రాజి రెడ్డి,



చంద్రశేఖర్, ఇంద్ర ఫెలోషిప్ అసెంబ్లీ కోఆర్డినేటర్ విజయ,మహిళా నాయకులు శంకరమ్మ, పద్మ, రాజేశ్వరి, వార్డ్ సభ్యులు బనోత్ రవి, పాస్తం రాజు, నాయకులు గొగ్లర్ రాజేష్, ఆవిడపు గోపి,ఎర్ర సంతోష్, దేవర కొండ సంతోష్, గజ్జల శ్రూజన్, బాను ప్రసాద్,గండె సంతోష్,మడ్డి శ్రీను, ఇప్ప రమేష్,ఎర్గటి పోషం, దుర్గం అన్నజి, ఏండ్ల రవి, యువజన కాంగ్రెస్ ఉపాధ్యకులు సంజయ్, ఇంగు సాయికుమార్,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

## తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి)

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, ఆగస్టు 22 (ప్రజా వీక్షణం)**



కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు తాడేపల్లిగూడెం పట్టణంలోని 26వ వార్డులో శనివారం 'రెండేళ్ల నమ్మకం--అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) హాజరయ్యారు. స్థానిక నాయకులతో కలిసి వార్డులో పర్యటించిన ఆయన ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని తెలుపుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వలవల మల్లికార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రబిత్వం పాలన అందిస్తుందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆకాశపు స్వామి, పట్నాల రాంపండు, సుబ్బివిసు కృష్ణమోహన్, పద్మనాభుని మురళి, వేముల మల్లికార్జునరావు, జనగం నిఖిల్, బిరుదుకోట వెంకటేశ్వరరావు, ఫరీద్, కిలాడి సాయి, దల్లై తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
23 ఆదివారం ఆగస్టు 2026
www.prajaveekshanam.in

## దివ్యాంగులకు ద్విచక్ర వాహనాల పంపిణీ..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఉట్నూర్‌లో దివ్యాంగుల సంక్షేమం కోసం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ శ్రీ దండే విఠల్, స్థానిక శాసన సభ్యులు శ్రీ వెడ్మ బొజ్జు కలిసి దివ్యాంగ లబ్ధిదారులకు ద్విచక్ర వాహనాలను స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు. దివ్యాంగులకు స్వావలంబన కల్పించడంతో పాటు, వారి దైనందిన అవసరాలు, ఉపాధి అవకాశాలు, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో ఈ వాహనాలను అందజేశారు. లబ్ధిదారులకు వాహనాల తాళాలు అందిస్తూ, వారితో ఆత్మీయంగా మాట్లాడి వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, వారికి అన్ని విధాలుగా అండగా నిలిచి ఆత్మగౌరవంతో, స్వతంత్రంగా జీవించేలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలు అందుకున్న దివ్యాంగ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి, ఎమ్మెల్సీ , ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.




## పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును బలిగొనే జీవో 97 ను వెంటనే రద్దు చేయాలి

- బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ డాక్టర్ భూక్యా ఉదయ జ్యోతి డిమాండ్

- అశ్వారావుపేటలో రహదారి దిగ్బంధం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

**అశ్వారావుపేట ఆగస్టు 22(ప్రజా వీక్షణం):**



రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు, పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేలా ఉన్న జీవో 97 (జీవో 97) ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అశ్వారావుపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట హైవే రోడ్డుపై బీఆర్ఎస్ శ్రేణులు భారీ రాస్తారోకో నిర్వహించారు. మండల పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో మున్సిపాలిటీ అశ్వారావుపేట 14వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ డాక్టర్ భూక్యా ఉదయ జ్యోతి పాల్గొని తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపే ఈ నల్ల జీవోను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే ఈ జీవోను తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం ఆగదని హెచ్చరించారు. "పేద విద్యార్థుల ఉసురు తగిలే ఈ జీవోను రద్దు చేసే వరకు క్షేత్ర స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుంది. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవాలని చూస్తే ప్రభుత్వానికి తగిన మూల్యం చెల్లించక తప్పదు." అంటూ డాక్టర్ భూక్యా ఉదయ జ్యోతి తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాలిటెక్నిక్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 2(ప్రజా వీక్షణం):**

శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం సాగించాలని ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారా మయ్య పిలుపునిచ్చారు. సెప్టెంబరు1వ తేదీన కొత్తగూడెంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ శనివారం కొత్తగూడెంలో సింగరేణి హాస్పిటల్, బాబు క్యాంపు, బర్మా క్యాంపు, నర్సు క్వార్టర్స్ లో గేట్ మీటింగులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి హాస్పిటల్లో ప్రమాదాలకు, అనారోగ్యాలకు గురైన వారికి వైద్యం చేయడం లేదని అవేదన వ్యక్తం చేశారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టం ఉందని దానిని అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పుఇచ్చినా హై పవర్ వేతనాలు ఇవ్వాలని కోల్ ఇండియా ఒప్పందం ఉన్నా సింగరేణిలో 35వేల మంది కాంట్రాక్టు కార్మికులకు అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా చట్టాల అమలుకోసం ఉద్యమానికి సిద్ధంకావాలని ఐఎఫ్ టియు రాష్ట్రఉపాధ్యక్షులు జే.సీతారామయ్య పిలుపునిచ్చారు. త్వరలో సిఈఆర్ క్లబ్ లో జరిగే సదస్సును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టియు) రీజియన్ కార్యదర్శి నెమిల్ల సంజీవ్ అధ్యక్షత వహించగా పుష్ప రాజు, రాధా, లలిత, విజయ కుమారి, సంజీవరావు, లక్ష్మి, రమణ, పుష్ప, వెంకటేశ్వర్లు, జకరయ్య, నిర్మల, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## సుభాష్‌నగర్ స్టీల్ బ్రిడ్జి పనుల్లో జాప్యమెందుకు? --- ఆకుల సతీష్ అండ్ టీమ్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 22, (ప్రజా వీక్షణం):**

సుభాష్‌నగర్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులు గత ఎనిమిది నెలలుగా నత్తనడకన సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆకుల సతీష్ అండ్ టీమ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. బ్రిడ్జి పనుల పురోగతిని బృందం పరిశీలించి, నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా పనులను ఇలా సాగదీయడం సరికాదని స్పష్టం చేసింది. కుత్బుల్లాపూర్ గ్రామం, అయోధ్యనగర్ చౌరస్తా నుంచి సుచిత్ర వరకు నిత్యం ట్రాఫిక్ రద్దీతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని బృందం పేర్కొంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోతుండటంతో ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపింది. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకునే పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో చేపట్టిన స్టీల్ బ్రిడ్జి నిర్మాణమే జాప్యానికి గురైతే ప్రజలకు ప్రయోజనం ఏమిటని ఆకుల సతీష్ అండ్ టీమ్ ప్రశ్నించింది. బ్రిడ్జి ప్లానింగ్‌లో పలుమార్లు మార్పులు చేయడం వల్లే పనులు ఆలస్యమయ్యాయని స్థానికుల నుంచి ఆరోపణలు వస్తున్నాయని పేర్కొంది. అభివృద్ధి పనుల్లో రాజకీయాలు, అనవసర జాప్యాలు చోటుచేసుకుంటే చివరికి నష్టపోయేది సామాన్య ప్రజలేనని స్పష్టం చేసింది. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి పనుల వేగాన్ని పెంచాలని, నిర్మాణ సంస్థతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసింది. జోనల్ కమిషనర్ ప్రత్యేకంగా దృష్టి సారించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, స్టీల్ బ్రిడ్జి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని కోరింది. నిర్ణీత గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేసింది. "ప్రజలు నెలల తరబడి ట్రాఫిక్ కష్టాలు పడుతుంటే అభివృద్ధి పనులు నత్తనడకన సాగడం ఎంతమాత్రం సమర్థనీయం కాదు. రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని స్టీల్ బ్రిడ్జి పనులను వెంటనే వేగవంతం చేయాలి. ఇకనైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి పనులు పూర్తి చేసి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి" అని ఆకుల సతీష్ అండ్ టీమ్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, నల్ల జైశంకర్ గౌడ్, పులి బలరాం, కంది శ్రీరాములు, హనుమాన్‌జీ తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛతతోనే స్వర్ణాంధ్ర లక్ష్యం సాధ్యం

మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖరం

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 22 (ప్రజా వీక్షణం)**

పారిశుధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.చంద్రశేఖరం సూచించారు. తాడేపల్లిగూడెం మండలంలోని పెదతాడేపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర --స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన గ్రామాలను నిర్మించడంతోపాటు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను సాధించగలమని తెలిపారు. స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇస్తే స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని చేరుకోవడం సులభమవుతుందని తెలిపారు. గ్రామంలోని వీధులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పారిశుధ్య సిబ్బందికి అందించాలని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకరమైన జీవనానికి ఎంతో అవసరమని, ప్రతి కుటుంబం నుంచి స్వచ్ఛతపై అవగాహన పెరగాలన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని వివరించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘునాథరాజు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## జగద్గిరిగుట్టలో 22 కిలోల గంజాయి చాక్లెట్లు పట్టివేత

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 22, (ప్రజా వీక్షణం):**



అక్రమంగా తరలిస్తున్న సుమారు 22 కిలోల గంజాయి చాక్లెట్లను ఎస్‌ఓటీ కుత్బుల్లాపూర్ మరియు జగద్గిరిగుట్ట పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం మహదేవపురం, జగద్గిరి గుట్టలో ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించిన పోలీసులు.. గంజాయి చాక్లెట్లను అక్రమంగా తరలిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో ముగ్గురు పురుషులు జగద్గిరిగుట్ట పరిధికి చెందినవారు కాగా, మరో మహిళ మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. మహదేవపురం ప్రాంతంలో ఎస్‌ఓటీ కుత్బుల్లాపూర్ సిబ్బంది, జగద్గిరిగుట్ట పోలీసులు కలిసి ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్న నలుగురిని తనిఖీ చేయగా వారి వద్ద సుమారు 22 కిలోల గంజాయి చాక్లెట్లు లభించాయి. దీంతో వాటిని స్వాధీనం చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిని యల్లమ్మబండ, కూకట్‌పల్లికి చెందిన బురానీ కమల్‌సింగ్, రోడామేస్త్రీనగర్‌కు చెందిన భడ్డా నేపాల్‌సింగ్, భడ్డా దీపక్‌సింగ్, మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన జ్యోతి కౌర్ అలియాస్ కాళీగా పోలీసులు గుర్తించారు. గంజాయి చాక్లెట్లను ఎక్కడి నుంచి తీసుకువచ్చారు? ఎక్కడికి తరలిస్తున్నారు? ఈ అక్రమ రవాణా వెనుక ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉంది? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల నుంచి మరింత సమాచారం రాబట్టేందుకు విచారణ కొనసాగిస్తున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగానికి పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా డ్రగ్స్ అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని తెలిపారు. ఎస్‌ఓటీ కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట పోలీసులు సమన్వయంతో నిర్వహించిన ఈ దాడిలో భారీ మొత్తంలో గంజాయి చాక్లెట్లు పట్టుబడటం స్థానికంగా చర్చనీయాంశమైంది.

## రాఖీ పండుగపై అపోహలు వీడండి..

ఆగస్టు 28న రాఖీ పండుగ:పౌర్ణమి తిథిపై స్పష్టత..

**దేవరకద్ర , ఆగస్టు 22 ప్రజా విక్షణం**

రాఖీ పండుగను ఎప్పుడు నిర్వహించాలనే విషయంలో ప్రజల్లో నెలకొన్న అపోహలను వీడాలని అర్చకులు డి కృష్ణచారి, సంజీవ చారి, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 27, 28 తేదీల్లో పౌర్ణమి తిథి ఉండటంతో రాఖీ పండుగ నిర్వహణపై సందేహాలు వ్యక్తమవుతున్నాయని వారు పేర్కొన్నారు. పౌర్ణమి తిథి ఆగస్టు 27న ఉదయం 9:08 గంటలకు ప్రారంభమై, ఆగస్టు 28న ఉదయం 9:48 గంటలకు ముగుస్తుందని తెలిపారు. శాస్త్రోక్తంగా పౌర్ణమి తిథి ఆధారంగా ఆగస్టు 28న రాఖీ పండుగ నిర్వహించుకోవడం సముచితమని వారు వివరించారు. అలాగే ఆగస్టు 28న ఉదయం 6:23 నుంచి 9:48 గంటల వరకు, మధ్యాహ్నం 12:14 నుంచి 1:05 గంటల వరకు రాహు కేతు దోష నివారణకు పూజలు నిర్వహించుకోవచ్చని వారు తెలిపారు. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకుండా, శాస్త్రోక్తమైన వివరాలను తెలుసుకుని రాఖీ పండుగను నిర్వహించుకోవాలని వారు సూచించారు.



## సెప్టెంబర్ 9 వరకు డా బీ ఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశాలు...

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డా బీ ఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కాగజ్ నగర్ డా బీ ఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కాగజ్ నగర్ లో ఇంటర్ పాస్ అయిన లేదా తత్సమాన అర్హత కలిగిన వారికి బీ ఏ, బీ కాం మరియు బీ ఎస్సీ కోర్సులలో www.braou online.ac ద్వారా ఆన్ లైన్ అడ్మిషన్ పొందడానికి వచ్చే నెల అనగా సెప్టెంబర్ 9 వరకు పెంచినట్టు ఈ మేరకు యూనివర్సిటీ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి, మరియు కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ తెలియ చేశారు. అలాగే 2 వ మరియు 3 వ సంవత్సర విద్యార్థులు తమ తమ ట్యూషన్ ఫీజులను కూడా పైన పేర్కొన్న తేదీ లోగా చెల్లించాలని వారు సూచించారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9160144943, లేదా 9494314314 లేదా 9866398678 లను సంప్రదించాలని సూచించారు



GENERAL NEWS
23 ఆదివారం ఆగస్టు 2026
12
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

# భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

## సేకరిస్తున్న భూముల్లో పెగ్ మార్కింగ్ పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

జిల్లాలో చేపడుతున్న వివి ధ ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదే శించారు. శనివారం కలెక్ట రేట్‌లో గౌరవెల్లి ప్రాజెక్ట్, పర కాల నియోజకవర్గ పరిధి లోని గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే, దేవాదుల ప్రాజెక్టుల భూసేకరణ, అవార్డు చెల్లిం పులపై రెవెన్యూ, సాగునీటి పారుదల, జాతీయ రహ దారుల శాఖల అధికారుల తో కలెక్టర్ సమీక్ష నిర్వహిం చారు. గౌరవెల్లి కాలువ కోసం వేలేరు, భీమదేవర పల్లి, ధర్మసాగర్ మండలా ల్లో చేపట్టిన భూసేకరణలో పెగ్ మార్కింగ్‌ను లైసెన్స్‌డ్ సర్వేయర్లతో త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రైతులకు పరిహారం చెల్లిం పులో జాప్యం లేకుండా, పెండింగ్ చెల్లింపులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నా రు. ఆర్‌ఓబీల భూసేకరణ ను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. భూభారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖా స్తులను త్వరగా పరిష్కరిం చాలని, జిల్లాలో కొనసాగు తున్న భూముల రీసర్వేను వేగవంతంగా పూర్తి చేయా లని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. సమావేశం లో అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఆర్డీవోలు వెంకటేష్, డీఎస్. వెంకన్న, జాతీయ రహదారుల అధికారులు, సాగునీటిపారుదల శాఖ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ ఎస్‌టీ మోర్చా కమిటీ ఎన్నికల కార్యక్రమం ఘనంగా నిర్వహణ..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఎస్‌టీ మోర్చా మండల కమిటీ ఎన్నికల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ ఎస్‌టీ మోర్చా కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ రాథోడ్ సందీప్ ముఖ్య అతిథిగా హాజరై ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ గిరిజనుల అభివృద్ధి, హక్కుల పరిరక్షణ మరియు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఎస్‌టీ మోర్చా కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఆదివాసి యువత, విద్యార్థులు మరియు మహిళలు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన ఎస్‌టీ మోర్చా మండల కమిటీ ఎన్నికలను నిర్వహించి, ఎన్నికైన నాయకులను అభినందించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కేంద్ర ప్రభుత్వాల ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల నాయకులు, ఎస్‌టీ మోర్చా నాయకులు, కార్యకర్తలు, యువత మరియు గిరిజన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన కమిటీ ఎన్నికలతో కేరమేరి మండలంలో భారతీయ జనతా పార్టీ ఎస్‌టీ మోర్చా మరింత బలోపేతం అవుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఈ నెల 24 న జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీ జీ ఆర్ ఎస్ )

## "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్.

**బాపట్ల : ఆగస్టు 22 ( ప్రజా వీక్షణం )**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ఉదయం 9 గంటల నుండి 10 గంటలవరకు గతం లో పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీల పరిష్కరం పై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్ప కుండా హాజరు కావాలన్నారు. అర్జీదారులు అందజేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకో వడానికి 1100 నంబర్‌కు అర్జీదారులు కాల్ చేసి వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# విద్యతో పాటు ప్రజాసేవ: లా పరీక్షలకు హాజరైన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, ఆగస్టు 22 (ప్రజా వీక్షణం):**

ప్రజా ప్రతినిధిగా నిత్యం ప్రజల సమస్యల పరిష్కారంలో నిమగ్నమై ఉంటూనే, మరోవైపు విద్యాభ్యాసాన్ని కొనసాగించవచ్చని ఆచరణలో నిరూపిస్తున్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. గుంటూరులోని జె.సి. కాలేజీలో నిర్వహించిన మొదటి సంవత్సరం రెండో సెమిస్టర్ లా పరీక్షలకు ఆమె హాజరయ్యారు. ప్రజా సేవతో పాటు తన వృత్తి నైపుణ్యాలను మరింతగా పెంపొందించుకోవాలనే తపనతో ఆమె ఈ పరీక్షలకు హాజరయ్యారు. రాజకీయ బాధ్యతలు ఎంత ఎక్కువగా ఉన్నప్పటికీ, చదువుపై ఆమె చూపుతున్న శ్రద్ధ నేటి యువతకు ఎంతో మందికి స్ఫూర్తినిస్తోంది. ప్రజా జీవితంలో బిజీ షెడ్యూల్ మధ్య లోనూ వ్యక్తిగత లక్ష్యాలను సాధించవచ్చని ఆమె మరోసారి నిరూపించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, నిరంతరం నేర్చుకోవాలనే తపన కలిగి ఉండటం అభినందనీయం. చదువుకు వయసుతో లేదా హోదాతో సంబంధం లేదని తంగిరాల సౌమ్య ఆచరణపూర్వకంగా తెలియజేస్తున్నారు.



# దొండపాటి శివాజీ 52వ జన్మదిన వేడుకలు

**పామర్రు, ఆగస్టు 22 (ప్రజా వీక్షణం):**

కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గం పెదపారుపూడి మండల అధ్యక్షులు దొండపాటి శివాజీ 52వ జన్మదిన వేడుకలు రాజమండ్రి పార్లమెంటు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని దొండపాటి శివాజీకి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి శివాజీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. ఆయనకు మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజా సేవలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలతో ఎల్లప్పుడూ సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడమే కాకుండా, మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్న దొండపాటి శివాజీకి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో బలోపేతం చేయడంలో ఆయన చేస్తున్న కృషిని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా దొండపాటి శివాజీ మాట్లాడుతూ, తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందిస్తున్న ప్రేమాభిమానాలు తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తాయని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు, పార్టీ బలోపేతానికి తన శక్తిమేరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. వేడుకల సందర్భంగా కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది. నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, పెదపారుపూడి మండలానికి చెందిన కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



# నందిగామ ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన ఏజీపీ బొందలపాటి రామకృష్ణ

**నందిగామ -- ఆగస్టు 22 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఆర్డీవో అనిల్ కుమార్‌ను 16వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) బొందలపాటి రామకృష్ణ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నందిగామ ప్రాంత సమగ్ర అభివృద్ధి, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు తదితర కీలక అంశాలపై ఇరువురు అధికారుల మధ్య చర్చ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా మరియు మెరుగ్గా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి పరస్పర సహకారం, సమన్వయం ఎంతో ముఖ్యమని వారు పునరుద్ఘాటించారు.



# మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు: నందిగామలో ఘనంగా నిర్వహణ

## గాంధీ సెంటర్‌లో కేక్ కటింగ్, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీతో సేవా కార్యక్రమాలు

**నందిగామ, ఆగస్టు 22 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో టాలీవుడ్ అగ్రనాయకులు, పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మెగా యూత్ ఫోర్స్ మరియు జనసేన పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత వైభవంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. నందిగామలోని ప్రముఖ గాంధీ సెంటర్ వేదికగా ఈ కార్యక్రమం ఘనంగా కొనసాగింది. ఈ వేడుకల్లో భాగంగా నందిగామ గాంధీ సెంటర్‌లో మెగాస్టార్ చిరంజీవి చిత్రపటాల మధ్య అభిమానులు మరియు జనసేన శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. "చిరంజీవి వర్ధిల్లిలాలి" అంటూ అభిమానులు చేసిన నినాదాలతో గాంధీ సెంటర్ మార్మోగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. సినిమా రంగంలో తిరుగులేని కీర్తిని సాధించడమే కాకుండా, రక్తదాన, నేత్రదాన ఉద్యమాల ద్వారా కోట్లాది మంది ప్రాణాలను కాపాడిన మెగాస్టార్ చిరంజీవి సమాజానికి ఒక స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. కేవలం కేక్ కటింగ్ వేడుకలకే పరిమితం కాకుండా, మెగాస్టార్ ఆశయాలకు అనుగుణంగా మెగా యూత్ ఫోర్స్ సభ్యులు సేవా కార్యక్రమాలకు పెద్దపీట వేశారు. వేడుకల అనంతరం నందిగామ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెగాస్టార్ పుట్టినరోజు సందర్భంగా తమకు సహాయం అందడం పట్ల రోగులు, వారి బంధువులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, మెగా యూత్ ఫోర్స్ సభ్యులు, జనసేన పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు అలాగే పెద్ద సంఖ్యలో మెగా అభిమానులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించారని నిర్వాహకులు తెలిపారు.



# పాలిటెక్ విద్యను అభివృద్ధి చేయండి

## - నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలి

## - పాలిటెక్నిక్ లో నిరసన కార్యక్రమం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 22(ప్రజా వీక్షణం):**




పాలిటెక్నిక్ విద్యను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని నిర్వీర్యం చేసే విధానాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు. శనివారం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో అనుసంధానం చేసే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. ఈ నిర్ణయం అమలైతే వేలాది మంది విద్యార్థుల విద్యా ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. డిప్లొమా విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించే లాటరల్ ఎంట్రీ విధానాన్ని రద్దు చేయవద్దని అజిత్ కోరారు. విద్యార్థులకు నష్టం కలిగించే శక్తి స్కీమ్‌ను, జీవో నెంబర్ 97ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సాంకేతిక విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలపై ప్రభుత్వం విద్యార్థులు అధ్యాపకులతో చర్చించాలని సూచించారు. సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని అవసరమైతే సమస్యల పరిష్కారం కోసం ఆమరణ దీక్షకు సైతం సిద్ధమని అజిత్ హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, నాయకులు సలిగంటి జయదీప్, ముదిగొండ నిరీక్షణ, ప్రియాంషీ, సాయి కృష్ణ, నీలాద్రి, బండి హాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
23 ఆదివారం ఆగస్టు 2026
13
www.prajaveekshanam.in

# బార్‌లో బెటాలియన్ కానిస్టేబుల్ న్యూసెన్స్.. లాఠీతో దాడి

## ఇద్దరు కానిస్టేబుళ్ల మధ్య ఘర్షణ.. వైరల్‌గా మారిన వీడియో

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

వరంగల్ జిల్లా ఉర్సుగుట్ట సమీపంలోని ఓ బార్‌లో ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్ల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ ఘటన పోలీసు శాఖలో చర్చనీ యాంశంగా మారింది.వివరాల ప్రకారం.. ఓ బెటాలియన్ కానిస్టేబుల్ బార్‌లో మద్యం సేవించి న్యూసెన్స్ చేస్తున్నట్లు బార్ సిబ్బంది గుర్తించి 112కు సమాచారం అందించారు. దీంతో బీట్ కానిస్టేబుల్ సంతోష్‌రెడ్డి అక్కడికి చేరు కుని పరిస్థితిని అదుపు లోకి తీసుకునే ప్రయత్నం చేసినట్లు సమాచారం.ఈ క్రమంలో ఇరువురి మధ్య మాటామాటా పెరిగి ఘర్షణ కు దారితీసినట్లు తెలుస్తోం ది. ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న అనంతరం బీట్ కానిస్టేబుల్ సంతోష్‌రెడ్డి లాఠీతో బెటాలియన్ కాని స్టేబుల్‌పై దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో బార్ సిబ్బంది, స్థానికులు కూడా జోక్యం చేసుకున్న ట్లు తెలుస్తోంది. దాడి నుంచి తప్పించుకునేందు కు బెటాలియన్ కానిస్టేబు ల్ పరుగులు తీస్తున్న దృ శ్యాలు వీడియోలో కనిపిం చడంతో అది సోషల్ మీడి యాలో వైరల్‌గా మారింది.

**పోలీసు శాఖలో చర్చ**

ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన పోలీస్ సిబ్బం ది బహిరంగ ప్రదేశంలో ఘర్షణకు దిగడం, విధుల్లో ఉన్న కానిస్టేబుల్ లాఠీతో దాడి చేయడం చర్చనీ యాంశంగా మారింది. ఘట నపై పోలీసు ఉన్నతాధికా రులు వివరాలు సేకరిస్తు న్నట్లు సమాచారం. ఇద్దరు కానిస్టేబుళ్లపై శాఖాపరంగా ఎలాంటి చర్యలు తీసుకుం టారన్నది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ఘట నకు సంబంధించి పోలీసు శాఖ నుంచి అధికారికంగా పూర్తి వివరాలు, తదుపరి చర్యలపై స్పష్టత రావాల్సి ఉంది.




# కుటుంబ కలహాల నేపథ్యంలో మహిళ అదృశ్యం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 22 (ప్రజా వీక్షణం న్యూస్)**



భీమారం గ్రామానికి చెంది న 29 ఏళ్ల గృహిణి సంఘా ల మౌనిక అదృశ్యమైన ఘటనపై కాకతీయ యూని వర్సిటీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం.. మౌనిక శనివారం కుటుంబ విషయ మై భర్త రమేష్, కుటుంబ సభ్యులతో గొడవపడిన అనంతరం ఇంటి నుంచి వెళ్లిపోయింది. విషయం తెలుసుకున్న ఆమె తల్లి కుమ్మరి పద్మ గూడూరు నుంచి వచ్చి మౌనిక కోసం ఇంటి వద్ద, పరిసర ప్రాంతా ల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మౌనిక ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు.

# వరంగల్ మండల నూతన కమిటీల ఎన్నిక ఏకగ్రీవం

## సామాజిక న్యాయం కోసం కలిసికట్టుగా పని చేయాలి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 22 (ప్రజా వీక్షణం న్యూస్)**






మాదిగ సమాజం ఆర్థిక అసమానతలను అధిగ మించి సామాజిక న్యాయం సాధించేందుకు ప్రతి ఒక్క రూ కలిసికట్టుగా పనిచే యాలని మాదిగ సంక్షేమ పరిషత్ జాతీయ నాయకు లు, వరంగల్ జిల్లా ఇన్ చార్జి వంగూరి ఆనంద్ రావు పిలుపునిచ్చారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వరంగల్ నగరంలోని కాశీబుగ్గ లక్ష్మీపురం కమిటీ హాల్‌లో ఎమ్మార్పీఎస్, మాదిగ సంక్షేమ పరిషత్ అనుబం ధ సంఘాల మండల సద స్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు సంఘా ల మండల నూతన కమిటీ లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఐత చంద్రమౌళి మాదిగ, అధి కార ప్రతినిధిగా చింత సతీష్, ప్రధాన కార్యదర్శి గా మోలుగురి శ్యామ్, ప్రధాన కార్యదర్శి–2గా ఇసంపెల్లి ప్రశాంత్, ఉపా ధ్యక్షులుగా దౌడు నరేష్, జన్ను కరుణాకర్, మాము నూరి అనిల్ ఎన్నికయ్యా రు. మాదిగ సంక్షేమ పరిష త్ మండల అధ్యక్షుడిగా వశపోతుల శ్రీనివాస్ మాదిగ, అధికార ప్రతినిధి గా ఇసంపెల్లి బాబురావు, ప్రధాన కార్యదర్శిగా ముత్యాల రవి, ఉపాధ్యక్షు లుగా కవ్వంపల్లి రవి, రాషపెల్లి అశోక్, జన్ను నాని ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కొనసాగుతున్న ఆత్మగౌరవ ఉద్యమం, సామాజిక న్యాయ పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన కమిటీలకు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. సంఘం బలో పేతానికి, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానని ఐత చంద్రమౌళి మాదిగ తెలిపారు.

# వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఇన్స్పైర్ విద్యార్థికి ప్రథమ స్థానం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ చాంపియ న్‌షిప్‌లో ఇన్స్పైర్ జూనియర్ కాలే జ్ విద్యార్థి డి. రాక్షన్ ప్రశాం త్ అండర్--18 బాలుర 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానాన్ని సాధించాడు. 53.09 సెకండ్లలో పరుగు పూర్తి చేసి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచాడు. ఈ సంద ర్భంగా రాక్షన్ ప్రశాంత్‌ను ఇన్స్పైర్ జూనియర్ కాలే జ్ చైర్మన్ తీగల భారత్ గౌడ్, ప్రిన్సిపాల్ సుంకరి శ్రీరామ్ రెడ్డి, డైరెక్టర్లు తీగల రాజ్‌కుమార్, కోటిచింతల మమత కుమారి అభినం దించి ఘనంగా సన్మానిం చారు. కళాశాల యాజ మాన్యం మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ప్రతిభ కన బరచడం అభినందనీ యమన్నారు. క్రీడలు క్రమ శిక్షణ, పట్టుదల, ఆత్మవి శ్వాసం, నాయకత్వ లక్ష ణాలను పెంపొందిస్తాయని తెలిపారు. రాక్షన్ ప్రశాంత్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పోటీల్లో రాణించి కళాశాలకు, జిల్లా కు మంచి పేరు తీసుకురా వాలని ఆకాంక్షించారు.



# ఫిజికల్ లిటరసీపై వీడియో కాన్ఫరెన్స్

## శారీరక వ్యాయామం, క్రీడలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం, యంగ్ ఇండియా స్కిల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ కార్యక్రమంలో భాగంగా ఫిజికల్ లిటరసీపై నిర్వ హించిన వీడియో కాన్ఫ రెన్స్‌లో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ కిషోర్ గోపినాథ్ ఈ వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిలో శారీరక కద లికలు, వ్యాయామం, క్రీడలపై అవగాహన పెంపొందించడంతో పాటు ఆత్మవిశ్వాసం, సామర్థ్యా న్ని పెంచడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధి కారులు తెలిపారు. జీవిత కాలం పాటు శారీరక కార్య కలాపాల్లో చురుకుగా పాల్గొనేలా ప్రజలను ప్రోత్స హించడంపై సమావేశంలో చర్చించారు.కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి బి. అఖిల్, విద్యా శాఖ అధికారులు, ఐదీజణూ, ఐఔూ, ూజుూ అధికారులు, నోడల్ అధి కారులు తదితరులు పాల్గొన్నారు.




# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## యూపీహెచ్‌సీ కాశీబుగ్గను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో డా. బి. రాజారెడ్డి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

నగరంలోని యూపీహెచ్‌సీ కాశీబుగ్గను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజారెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని రికార్డులు, ఓపీ, మాతా శిశు ఆరోగ్య సేవ లు, ఇమ్యునైజేషన్, జాతీ య ఆరోగ్య కార్యక్రమాల అమలును పరిశీలించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది పనిచేయాలని, రికార్డుల ను ఎప్పటికప్పుడు సక్ర మంగా నమోదు చేయాల ని సూచించారు. అనంత రం వివేకానంద కాలనీలో నిర్వహిస్తున్న ఔట్‌రీచ్ ఇమ్యునైజేషన్ కార్యక్రమా న్ని పరిశీలించి, ప్రతి అర్హత కలిగిన చిన్నారికి పూర్తి స్థాయిలో టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆశా కార్య కర్తలు డ్యూ లిస్ట్ ఆధారం గా పిల్లలను గుర్తించి టీకా లు ఇప్పించాలని సూచిం చారు. కార్యక్రమంలో యూపీహెచ్‌సీ వైద్యాధికారి డా. కిరణ్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# దగ్గుమల్లి వారి పాలెంలో రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రచారం

**బాపట్ల : ఆగష్టు 22 ( ప్రజా వీక్షణం )**

బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ రాజు ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలోని దగ్గుమల్లి వారి పాలెంలో శనివారం రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలుపై విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు.విజనరీ లీడర్,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో ప్రజలకు అందించిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు దగ్గుమల్లి రాణి తెలిపారు.ఈ సందర్భంగా దగ్గుమల్లి రాణి దగ్గుమల్లి వారి పాలెంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలను స్వయంగా తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు.ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని నోట్ చేసుకున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరీ పాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ఆయన ఆశయాలు,ఆలోచనలకు అనుగుణంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు బాపట్ల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నిలపాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 71వ బూత్ ఇన్ చార్జ్ గుండాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న అఖండ భజన..

**దేవరకద్ర. ఆగస్టు 22ప్రజా విక్షణం**

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా అఖండ దీపారాధన, మరియు భజన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రావణమాసంలో ప్రతి సంవత్సరం స్వామివారి ఆలయంలో 41 రోజులపాటు అఖండ దీపారాధన పెట్టడం అనావాతిగా వస్తున్నది అని అర్చకులు తెలిపారు. దీపారాధన భజన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. దీనిలో భాగంగానే శ్రావణమాసం 10వ రోజు శనివారం రాత్రి ఆలయంలో శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అలంకరణ వంటి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి . ఆలయంలో అఖండ దీపారాధన వెలిగించరు.భజన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ దేవస్థానం ఈవో శివానంద చారి, అర్చకులు నాగరాజు, నాగభూషణ్ , భజన బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బాలల సంరక్షణ కోసం కృషి చేయాలి

## బాలల సంరక్షణ కేంద్రాల్లో కనీస ప్రమాణాలు పాటించాలి

## జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాల్లో నిబంధనల మేర కు కనీస ప్రమాణాలు పాటి స్తూ బాలల రక్షణ, సంరక్ష ణకు కృషి చేయాలని జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి సూచించారు.శనివారం జిల్లా తనిఖీ కమి టీ సభ్యులతో కలిసి కరు ణాపురంలోని కరుణాల యం, ఫాతిమానగర్‌లో డివైన్ మెర్సీ, రెవెన్యూ కాలనీలో ఒయాసిస్ ఓపెన్ షెల్టర్, సుబేదారిలో ప్రభు త్వ బాలికా సదనం, అసుంతలో ఆశా నిల యం, స్పందన మానసిక దివ్యాంగుల కేంద్రం, వడ్డే పల్లిలోని బోగవెల్లి రాజేశ్వ ర్ రావు మెమోరియల్ ట్రస్ట్ తదితర బాలల సంరక్షణ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డార్మెటరీలు, వాష్‌రూమ్ లు, డైనింగ్ హాల్, కిచెన్, స్టోర్, పరిసరాలను పరి శీలించి రికార్డులు, పిల్లలకు అందుతున్న ఆరోగ్య సేవ ల వివరాలను అడిగి తెలు సుకున్నారు. భవనాల సౌండ్నెస్, ఫిట్‌నెస్ సర్టిఫి కెట్లు కలిగి ఉండాలని, శానిటేషన్, తాగునీటి శుద్ధి, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించా రు. నిబంధనలు పాటించ ని సంస్థలపై చర్యలు తప్ప వని హెచ్చరించారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వ జ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకోసారి కమి టీ ఆధ్వర్యంలో, సంబంధి త శాఖల అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది ద్వారా క్రమం తప్పకుండా తనిఖీ లు నిర్వహిస్తామని తెలిపా రు. కార్యక్రమంలో బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ సీ హెచ్. అవంతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కజాంపు రం దామోదర్, ఇన్‌చార్జి డీసీపీఓ ఎస్. ప్రవీణ్ కుమా ర్, తనిఖీ బృందం సభ్యు లు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ మహేందర్ తది తరులు పాల్గొన్నారు.

